ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 మహబూబాబాద్

ఆదివారం 27, ఆగస్టు 2017



నేత్ర దానంతో.. మరో జన్మ

కన్ను మూసినా లోకాన్ని చూసే ఏకైక అవకాశమిదే...

నేత్రదానంపై స్వచ్ఛంద సంస్థల విస్తృత ప్రచారం

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభం

సెప్టెంబరు 5 వరకు కొనసాగింపు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. జీవితాంతం మనకు ప్రపంచాన్ని చూపించే కళ్లను, మనం కాలం చేసిన తర్వాత అంధులకు అందిస్తే వారికి కంటిచూపు వస్తుంది. ఈదిశగా చొరవ చూపే మనసున్న మనుషులు ఎందరో ఉన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఉన్నాయి.. వాటిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ముందుకుసాగాలి. నేత్రదానానికి ధైర్యంగా ముందుకురావాలి. దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ 1986 ఆగస్టు 25వ తేదీన మొట్టమొదటి సారిగా నేత్రదాన వాగ్దానం చేశారు. నాటి నుంచి ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు జరుపుతున్నారు. శుక్రవారం ప్రారంభమైన పక్షోత్సవాలు సెప్టెంబర్ 5 వరకు కొనసాగనున్న నేపథ్యంలో 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనమిది.

- ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్





8



విద్యార్థులు సన్మార్గంలో పయనించాలి

సెల్ ఫోన్‌లు కలుపు మొక్కల లాంటివి

ఉన్నత వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని చదవాలి

పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన

ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పోలీసులు

3

కొలువుదీరిన గణనాథులు

జిల్లా వ్యాప్తంగా కొలువు దీరిన గణనాథులు

ఊరూరా ఆరంభమైన వేడుకలు..

మానుకోట, తొర్రూరు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

6

తొర్రూరులో స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు



దసరా కానుకగా..

మహిళలకు చీరలు

సెప్టెంబర్ 18 నుంచి పంపిణీ

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

వివరాలు : 20లో..



WANTED



★ మా వెల్‌నెస్ సెంటర్‌లో పని చేయుటకు వాక్చాతుర్యం గల లేడి ఆఫీసర్ ఇంచార్జ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఎలాంటి అర్హత అవసరం లేదు. అమృత థియేటర్ దగ్గర హన్మకొండ, సంప్ర: 9063499966
AJW-395965

★ కిరాణం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన గుమస్తాలు కావలెను. వరంగల్ వారికే ప్రాధాన్యత. మణికంఠ కిరాణం, అండర్ బ్రిడ్జి రోడ్, వరంగల్. సెల్: 9908883258
JW-212

★ సక్సేస్ ఫుల్‌గా రన్ అవుతున్న పాఠశాలను మరింత డెవలప్‌మెంట్ చేయడం కోసం ఇన్వేస్ట్‌మెంట్ చేసే సామర్థ్యం ఉన్న పార్ట్‌నర్స్ (వర్కింగ్ / స్లిపింగ్) కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ. సంప్ర : 7981369597
AJW- 395971

★ Wgl, Hnk, Kzpt లోకల్‌లో పనిచేయుటకు అర్జంట్‌గా సెక్యూరిటీగార్డ్స్ M/F టెలికాలర్స్, రిసెప్షనిస్ట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ అర్జంట్‌గా కావలెను. జీతం : 6000 నుండి 10,000/- వరకు పూర్తి వివరాలకు సంప్ర : 8008069072
AJW- 395735

★ GNM - నర్సులు మరియు ఆయాలు కావలెను. Cont: గార్డియన్ హాస్పిటల్, Opp: L.B కాలేజి, ములుగు 'X' రోడ్, వరంగల్.
AJW-223

★ హన్మకొండలో గల ప్రముఖ ప్లెక్స్ ప్రిటింగ్ షాపులో వర్క్ చేయుటకు Photoshop డిజైనర్ కావలెను. అనుభవం గల వారికి జీతం: 10,000/-లు, సంప్ర: 9177455451, 8522023535
AJW-3806

★ పాఠశాలలో / ఇంటిలో పని చేయుటకు భార్యాభర్తల జంట కావలెను. వసతి మరియు (02) పిల్లలకు విద్య ఉచితంగ ఇవ్వబడును. జీతం రూ: 5000+5000/-. సంప్ర: 8886061234, 9885552497
AJW-404954

★ నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న మెస్‌లో పని చేయుటకు మాస్టర్‌కుక్ మరియు మెస్ వర్కర్స్ కావలెను. సంప్ర: 9700999786
AJW-395966

★ ప్రముఖ సంస్థ (HNK) సుబేదారి నందు పనిచేయుటకు లేడి రిసెప్షనిస్ట్ కావలెను. వ: 20-30 Years అ: 10th to డిగ్రీ. Cont: 7032860151
AJW-10949

➾ **సిరిభూమి డెవలపర్స్** నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ A-49, మధురానగర్, వెంగళరావునగర్, అమీర్‌పేట, హైదరాబాద్. ఫోన్ : 9885122345, 8897544844
AJG-400908

★ I-IV విద్యార్థులను 6 pm - 8.30 pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన లేడీ ట్యూటర్స్ కావలెను. సంప్ర॥ శరత్ ట్యుటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్ : 9949202402
AJW-2784

★ Ward Boys (2 pm - 10 pm) & GNM's for Balaji Hospital, SVN Road Opp : RamLaxman Theatre, WGL. Cont : 9963641616, 0870-2501919
AJW-10947

★ తెలంగాణ టెక్నో వరల్డ్ సేఫ్టీ ఇనిస్టిట్యూట్ కోసం మార్కెట్టింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 8919504291, 7330993746
AJW-229

WANTED


★ ప్రముఖ సూర్య IVF సెంటర్‌లో పనిచేయుటకు నర్సులు / కాంపౌండర్స్ (Male) కావలెను. విజయ టాకీస్ ఎదురుగా, హన్మకొండ. సెల్ : 9652527171
AJW-225

★ వంట మనిషి ఆడ అయిన మగ అయిన మార్నింగ్ 5 to 10 లోపు 5 గురికి వంట చేయుటకు వంట మనిషి కావలెను. వంట అయ్యగారు శ్రీధర్, వరంగల్ సెల్ : 9849126791
AJW-405016

★ హన్మకొండ లోకల్‌లో పనిచేయుటకు అనుభవం గల డ్రైవర్ కావలెను. జీతం : 10,000/-. సంప్ర॥ 9246899594
AJW-395979

★ ANM / GNM Sisters, B.Sc Nursing Sisters కావలెను. 6 గం॥ల డ్యూటి, 8-12,000 Salary. శ్రీదేవి హాస్పిటల్, విజయ టాకీస్ ప్రక్క గల్లి, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9550155888
AJW-395980

TO-LET



★ # 1-7-1589 శ్రీనివాస నగర్ హనుమాన్ టెంపుల్ ఎదురుగా డబుల్ బెడ్ రూమ్, కిచెన్, హాల్ 24గం॥లు నీటి వసతి 3rd Floor Rs: 5500/- కిరాయికి ఇవ్వబడును. సంప్ర: 9395561655, 9490157175
AJW-395699

★ Spacious Family Portion with All Facilities Including Car Parking, H.No : 2-5-721, Opp : Raman High School, Subedari, Hanamkonda. Cont : 9390120460, 7288894096
AJW-395915

★ వరంగల్ దేశాయిపేట్ రోడ్ శ్రీనివాస కాలనీలో 2BHK ఇండిపెండెంట్ హౌస్ కిరాయికి ఇవ్వబడును. Rent 10,000 Rs. Cont: 9849223070
AJW-405009

★ వరంగల్ RNT రోడ్ చౌరస్తా కాసం పుల్లయ్య. 1st Floor 2000 Sft ఆఫీసులకు, బ్యాంకులకు, చిట్‌ఫండ్‌లకు కిరాయికి ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. సంప్ర: 9247444742, 7386370696
AJW-5945

★ 3 BHK Flat available for Rent. Srinivasa Colony, Behind Sumangali Function Hall, Hanamkonda. Cell : 7893279159, 7396083929
AJW-10947

★ Tolet Office or House in Kakatiya Colony 1500 Sft 2 BHK Front & Pooja Room with Putti Cubbord. Cont : 9849549468
AJW-240

RENT / LEASE

★ HNK. కొత్తూరుజెండా-కుమార్‌పల్లి రోడ్డులో 4 అంతస్థుల New బిల్డింగ్ (Each ఫ్లోర్ 1850 Sq.Ft) గలది లాంగ్‌టర్మ్ లీజుకు/అద్దెకు నర్సింగ్‌హోమ్‌లు / బ్యాంక్‌లకు / మెడికల్ షాపులకు / స్కూల్స్‌కు / ట్యూటోరియల్స్‌కు / ప్రభుత్వం & ప్రైవేట్ ఆఫీసులకు లీజుకు/అద్దెకివ్వబడును. సంప్ర: 9032473508. renthnk@gmail.com
AJW-2256

ఓంకార్ మిని ఫంక్షన్ హాల్

★ ఓంకార్ మిని ఫంక్షన్‌హాల్ నందు అన్ని సౌకర్యాలతో A/C, Non A/C కలిగియున్న మిని ఫంక్షన్‌హాల్‌లో వివాహశుభకర్యాలకు, బర్తుడే ఫంక్షన్స్‌కి, మీటింగ్స్‌కి ఫంక్షన్‌హాల్ కలదు. సంప్ర: ఓంకార్ మిని ఫంక్షన్‌హాల్, సుబేదారి, HNK, DIG బంగ్లా. Cont: 9160355000
AJW-10948

HOUSE/PLOT/ LAND FOR SALE



★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600
AJW-386969

★ బీబీనగర్ ఏరియాలో హైవే ప్రక్కన HMDA లే అవుట్‌తో గేటెడ్ కమ్యూనిటీలో కేవలం 28 లక్షల 50 వేలకే ఫుల్ ఫర్నిచర్ హౌస్ (AC, T.V. ఫ్రిజ్, సోఫాసేట్, బెడుల్‌కాట్ Ex Free) అమ్మకానికి కలవు. ఓపెన్ ప్లాట్లు కలవు. సంప్ర: 9010230303
AJW-395849

★ ప్రకాశ్‌రెడ్డి పేటలో 250 చ॥గజాల 4 ప్లాట్లు 29 1/2 X 76 Sft 30 Ft రోడ్ గల ప్లాట్లు మరియు 311 చ॥గ॥ ప్లాటు 40 X 70, 20 Ft రోడ్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర : 7396864705, 9849630690
AJW-395892

★ Shivanagar రైల్వే స్టేషన్ దగ్గర 40 X 60 ఫ్లాట్ ఉత్తరం ఫేస్ అమ్మబడును. సంప్రదించండి : 9849147469, 7075329428
AJW-395835

★ వరంగల్ సిటి సెంట్రల్ షాపింగ్‌మాల్‌లోని షట్టర్ నెం. 21 E/F 230 Sft గలది అమ్మకానికి కలదు. గార్డియన్ హాస్పిటల్ ప్రక్కన ములుగురోడ్. సంప్ర : 9030240970
AJW-395873

★ వరంగల్ గిర్మాజిపేట్‌లో 186 చ॥గ సెమి కమర్షియల్ Ground + 2 Floor Each Floor 1000 Sft (112 గజాలు కన్‌స్ట్రక్షన్ ఏరియా + 76 గజాల పార్కింగ్ ఏరియా. In Prime Location రైల్వేస్టేషన్, చౌరస్తా & హస్పటల్స్. Cell: 9866097209 నో బ్రోకర్స్
AJW-395831

★ HNK అయ్యప్ప గుడి (ములుగురోడ్డు) నిర్మల పైపుల ఫ్యాక్టరి ముందు రోడ్డులో ఇల్లు అమ్మబడును. 100/Sq యార్డ్స్‌లో, 40 ఫీట్ రోడ్డు సింగిల్ బెడ్‌రూమ్ మరియు మీ సొంత స్థలములో S.F.T పద్ధతిలో కట్టి ఇవ్వబడును. సంప్ర: 7207172289
AJW-395962

★ HNK, 100 Ft రోడ్ (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, Clear Title, 50 X 45, 245 yards square Corner ప్లాట్ అమ్మబడును. సంప్ర : 9700459171
AJW-395970

★ సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర: 9399913107, 8686904586
AJW-5945

★ సమత వెంచర్స్ వరంగల్ లక్ష్మీ టౌన్‌షిప్ దేశాయిపేట నుండి పైడిపల్లి మెయిన్‌రోడ్‌కు 1000, 1000 గజాల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 9399913107, 8686904586
AJW-5945

★ నర్సంపేట్ రోడ్ జాన్‌పీరీలు పెట్రోల్ పంప్ ప్రక్కన మేయిన్ రోడ్‌కు 565 గజాల North Facing ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 8008552558
AJW-10947

★ వరంగల్ శ్రీ దుర్గేశ్వరస్వామి, గుడి వీధి నందు Ground Floor 3 షట్టర్స్ & 1st Floor 1 BHK & 2 BHK & 2nd Floor 2 BHK Lift సౌకర్యం కలదు అమ్మబడును. సంప్ర : 9396533159
AJW-405012

★ ఖిలా వరంగల్, ఖమ్మం రోడ్డు పెట్రోలు పంపుకు దగ్గరలోగల విద్యానగర్ కాలనీలో 201 Sq.yds తూర్పు ముఖంగా ఉన్న ప్లాట్ అమ్మకానికి కలదు. సంప్రదించండి.
9701317176, 9440605946 AJH-11576

FINANCE



హోంలోన్స్

★ హోంలోన్స్, ఇల్లు కట్టుకోవడానికి, కొనడానికి, మరియు మార్టిగేజ్ లోన్స్, మాడిపైలోన్స్, మునిసిపల్ పరిమిషన్, IT రిటర్న్స్, సిబిల్‌స్కోర్ లేకున్న లోన్ ఇవ్వబడును. Cont: 7794824269, 9908716009
AJW-395964

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి సెల్: 9550026206
AJW-405008

బాలాజీ ఫైనాన్స్

★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, హౌసింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, G.S.T. లైసెన్స్, పాన్ కార్డ్ చేయబడును. బాలాజి ఫైనాన్స్, వరంగల్. సెల్ : 9603070798, 8522825358
AJW-405011

AUTOMOTIVES



స్కూటి డ్రైవింగ్ స్కూల్

★ శ్రీమాత స్కూటి డ్రైవింగ్ స్కూల్ స్త్రీలకు స్త్రీచేత డ్రైవింగ్ నేర్పించబడును. వారం రోజులలో నేర్పించబడును. గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సంప్ర : 9550875281, 7207358568
AJW- 405002

TELANGANA CAR'S

★ Alto-800 14, i10 12, Tavera B3 12, 9+1 Own Plate, Innova G4 10, Vista Q2 13, 14, Santro Xing 07, Ford Fieasta 11, Scorpio 07, Etios liva 12, Indica Ls Taxi 12, Maruthi-800 A/c LPG 03, Verna 07, Wagnor 07, మా వద్ద అన్ని రకాల కార్లు కొనబడును అమ్మబడును మరియు ఫైనాన్స్ సౌకర్యం కలదు. Cont : Mr. Gonela NagaRaju, Opp : Green Wood School, Hunter Road, WGL. Cell : 9849458142, 9703905398
AJW- 405013

తలంబ్రాలు



జ్యోతి మ్యారేజ్ బ్యూరో

★ రెడ్డి, కాపు, పద్మశాలి, పెఋక, SC, హిందూ, క్రిస్టియన్ & అన్ని కులాల మొదటి మరియు రెండవ సంబంధములు వెంటనే చూడబడును. అడ్రస్ : కాజీపేట, email : vijayamarriage@gmail.com. Cont : 9704899451, 8523883182
AJW-395681

EDUCATION / JOBS



TUTIONS

★ For Diploma B.Tech, Degree & Inter Students 100% Job Garantee Course. Spl Classes Maths Students, Kaleshwari Institute, Beside Vartha (Office), MG Road, Wgl. Cont : 9032857572, 8186050481
AJW-2783

EDUCATION

★ One Sitting / Year wise, 10th, Inter (NIOS), Degree, P.G, MBA, MCA, Diploma, B.Tech & Ph.D, Exams is Aug / Sep Cont: Students College HNK Cell: 9347209489, WGL Cell: 9246898541
AJW-5950

కంప్యూటర్ శిక్షణతో జాబ్ గ్యారంటీ

★ ఒక నెలలోనే DTP శిక్షణ ఇచ్చిజాబ్ ఇవ్వబడును. CCA, DCA, PGDCA, Video & Audio & Editing కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్ Opp: DIG బంగ్లా సుబేదారి HNK. Cell: 7981604859
AJW-10924

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్/డిగ్రీ

★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్.టెక్, MBA, M.Phil, Ph.D పూర్తి Eligible for Govt & Private Jobs. C/o DSR College, HNK. Cell : 9346634381
AJW-10963

స్పెషల్ కంప్యూటర్ కోర్సులు

★ PGDCA, MDTP, హార్డ్‌వేర్, ఇంటర్నెట్ మొ॥ 12, 6 నెలల కోర్సులు 60, 30 రో॥ నేర్పబడును. శిక్షణ తర్వాత Govt. (R) సర్టిఫికేట్ ఇవ్వబడును. యువభారత్ కంప్యూటర్స్, వీణా బజార్, చౌరస్తా, హన్మకొండ. 9346465292
AJW-5952

యాక్టింగ్ డాన్స్ & యాంకరింగ్

★ 8 నుండి 80 సం॥ వారికి యాక్టింగ్, యాంకరింగ్, న్యూస్‌రీడింగ్ & డాన్స్ శిక్షణ ఇచ్చి T.V. & సినిమాలలో నటించే అవకాశం కల్పించబడును. హాస్టల్ కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్. HNK. 7981604859
AJW-10964

ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ

★ అన్నిక ఫ్యాషన్ డిజైనింగ్ బోటిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ట్రైనింగ్ అయిన వెంటనే ఉపాధి కల్పించబడును మరియు బోటిక్ వర్కర్స్ కావలెను. సంప్ర॥ 9849999320, 9398345588
AJW-395976

ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్

★ హన్మకొండలోని ప్రముఖ లిడియా ఫ్యాషన్ బోటిక్ నందు మహిళల కొరకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాల కొరకు సంప్ర॥ 9390112228
AJW-395978

BUSINESS OFFER

☞ Wanted Town Wise Distributors in Telangana for FONICS LED LIGHTS with investment 25,000/- with good returns. Ph : 96666 00188.
AJB-398660

3 +2
స్కీం కలదు

ఆరోగ్య జ్యోతి



పైల్స్ & ఫిస్టులా

★ పైల్స్ & ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ For Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర : డా.జి. హేమలత, సెల్ : 9491819416, 9440428208
AJW-5942

SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099
AJW-5953

శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్

★ ఎంతటి అసాధ్య వ్యాదులకైనను హోమిమో చికిత్సకై సంప్ర: 28 సం॥ల Exp.Dr సిహెచ్. జితేందర్ BHMS శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్ హన్మకొండ, సెల్: 9849117394
AJW-404957

ఉచిత హోమియో కన్సల్టేషన్స్

★ సోమవారము, శనివారము మాత్రమే కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, బి.పి, షుగర్, స్త్రీల సమస్యలు దీర్ఘ కాలిక సమస్యలకు సంప్రదించండి డా॥ S. సునీత, HNK మరియు WGL. Cont : 9502560802, 9908431655
AJW-3598

SEX SPECIALIST

★ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు, అంగస్థంభన, శీఘ్రస్కలనం, అన్ని రకాల సెక్స్ వ్యాధలకు చికిత్స చేయబడును. అమియా క్లినిక్ డా॥ ఎకె. సర్కార్ B.A.M.S, Opp : వివేకానంద జూ॥ కాలేజి కాశిబుగ్గ, వరంగల్. సెల్ : 9032546528
AJW-3591

సెక్స్ & డయాబెటిక్ క్లినిక్

★ 35 సం॥రాల Exp. ప్రఖ్యాత హోమియో వైద్య నిపుణులు Dr. P.V. Goud, D.H.M.S. (OSM) I.C.R. (బొంబాయి) సెక్స్ బలహీనత, అంగము చిన్నదవుట మొ॥లగు అన్ని దీర్ఘ వ్యాధులకు శాశ్వత చికిత్సకై సంప్ర॥ అలంకార్ జంక్షన్, హన్మకొండ. సెల్ : 9347971500 నోట్ : Sex & Diabetic Clinic in India గూగుల్‌నెట్ చూడండి)
AJW-395977

FOR SALE

★ వరంగల్ కాశిబుగ్గ చౌరస్తా 3 ఫ్లోర్లు గల M.S. బ్రదర్స్ రెడిమెడ్ షోరూమ్ ఫర్నిచర్ అమ్మకానికి కలదు. సంప్ర : 9396526555, 7993163634
AJW-405005

★ HNK, KLN Reddy Colony లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న KIDS & TOYS Shop ఫర్నీచర్‌తో సహా KIDS & TOYS షాపు అమ్మబడును. సంప్ర : 8686083830, 9246344886
AJW-395679

SHOP FOR SALE

★ Hanamkonda Prime Location లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల మెడికల్ షాపు అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర : 8978909631
AJW- 395968

లేడిస్ హాస్టల్ అమ్మబడును

★ నర్సంపేటలో గల నెక్కొండ రోడ్‌లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల లేడిస్ హాస్టల్ అమ్మబడును. 30 Beds, 10 Members కలరు. పూర్తి వివరాలకు సంప్ర: 9885806174
AJW-395734

తిట్టారని పురుగుల మందు తాగిన యువతి

మరిపెడ: అసభ్యపదజాలంతో దూషించాడని గురువారం రాత్రి యువతి పురుగుల మందు తాగిన ఘటన మండలంలోని బుర్హాన్‌పురం శివారు వాచ్యా తండాలో జరిగింది. శుక్రవారం యువతి తండ్రి బానోతు వీరన్న కథనం ప్రకారం.. తన కూతురు జీవాలను మేపుతుండగా తండాకు చెందిన బానోతు మల్సూర్, అతడి భార్య కోటిశ్వరి అసభ్యపదజాలంతో దూషించి, కొట్టారని, దీంతో పురుగుల మందు తాగిందన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం మరిపెడలో ని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించామన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

వడ్డీ వ్యాపారిపై కేసు నమోదు

నెల్లికుదురు : మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన వడ్డీవ్యాపారి ఘణపురం అశోక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గోదరి రాజ్‌కుమార్ తెలిపారు. వడ్డీవ్యాపారి అశోక్ ఇంట్లో సోదాలు నిర్వహించి రూ. 9 వేలు, 7 చిట్టి బుక్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీచేశారు.

విద్యార్థులు మంచి భవిష్యత్‌ను ఏర్పాటు చేసుకోవాలి

ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి


మరిపెడ: విద్యార్థులు మంచి భవిష్యత్‌ని ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అన్నారు. శనివారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును స్థానిక భార్గవ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేశారు. 8వతరగతి నుంచి డిగ్రీ వరకు సుమారు 4 వేల మంది విద్యార్థులతో ఎంపీడీవో కార్యాలయం నుంచి ఫంక్షన్ హాలు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులు వేసిన నాటకాలు, గిద్దె రామనర్సయ్య బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే గట్టి పునాదిని నిర్మించుకొవాలని సూచించారు. వృక్షం ఏపుగా పెరగాలంటే దాని పక్కన ఏలాంటి కలుపు మొక్కలు ఉండకూడదన్నారు. పౌరులు బాధ్యతయుతంగా ఉండాలన్నారు. విద్యార్థిగా ఉన్నపుడే ఉద్యోగంలోకి చేరడానికి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొవాలన్నారు. ఈవ్‌టీజింగ్‌లను పాల్పడినట్లయితే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. అమ్మాయిలను స్కూల్, కళాశాలలో, బస్టాండ్‌లో ఎక్కడైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే వెంటనే 100కు ఫోన్ చేసినట్లయితే 10 నిముషాలలో పోలీసులు వస్తారన్నారు. అబ్దుల్ కలాం లాంటి వారు గ్రామీణ ప్రాంతాలలో పుట్టి కష్టపడి చదవి దేశంలో అత్యున్నత పదవిని అలకరించారన్నారు. ఉన్నత శిఖరాలు అందుకోవడానికి పేదరికం అడ్డుకాదన్నారు. కార్యక్రమంలో తొర్రూరు డీఎస్పీ రాజారత్నం, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు లావుడ్యా నరేష్, యాస నందీప్, గాదె అశోక్‌రెడ్డి, ఏఎంవో వెంకటేశ్వర్లు, ఎంఈవో బూర వెంకన్న, కరుణాకర్‌గౌడ్, వాల్యానాయక్, శ్రీపాల్‌రెడ్డి, మల్లు ఉపేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిపాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కోటిరెడ్డి

విద్యుదాఘాతంతో రెండు గేదెల మృతి

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లిలో శుక్రవారం విద్యుదాఘాతంతో ఎసల్ల విజయకు చెందిన రూ.50వేల విలువైన పాడిగేదె మృతి చెందింది. ప్రమాదవశాత్తు తెగిపడి ఉన్న 11కేవీ విద్యుత్ వైరు వైరు వద్దకు గేదె వెళ్లడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే చనిపోయింది. మండలంలోని బేరువాడలో సాంబయ్యకు చెందిన రూ.40 వేల విలువై గేదె విద్యుత్ ఎర్త్‌వైరుకు తగిలి షాక్‌కు గురై మృతి చెందింది.


ఉప్పరపల్లిలో మృతి చెందిన గేదె



100 క్వింటాళ్ల బెల్లం, 2కిలోల గంజాయి స్వాధీనం

మహబూబాబాద్ క్రైం: 100 క్వింటాళ్ల నల్లబెల్లం, 40 కిలోల పటిక, రెండు కిలోల ఎండుగంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ బి.రమేష్‌చందర్ తెలిపారు. స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు నల్లబెల్లం తరలిస్తున్నారనే సమాచారం మేరకు కురవి మండలం అయ్యగారిపల్లి సమీపంలో ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం రాత్రి రూట్‌వాచ్ నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి నుంచి మరిపెడ మీదుగా లారీలో అక్రమంగా తరలిస్తున్న 100 క్వింటాళ్ల బెల్లం, 40కిలోల పటిక, రెండు కిలోల ఎండుగంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. బాధ్యులైన గూడూరు మండలం రాములుతండాకు చెందిన బానోత్ మోహన్, బానోత్ కృష్ణ, తేజావత్ లాలు, జిల్లా కేంద్రం శివారు ఏటిగడ్డతండాకు చెందిన భూక్య సుమన్, పర్వతగిరికి చెందిన మూలగుండ్ల రాంబాబు, శనిగపురం రామ్‌సింగ్ తండాకు చెందిన అంగోత్ సుమన్, శ్రీకాళహస్తిలోని పెళ్లాపూర్‌కు చెందిన డ్రైవర్, క్లీనర్ పుల్లగూర సుబ్రహ్మణ్యం, అక్కపల్లి పెంచలయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కుమారస్వామి, నర్సింహారావు, రవికుమార్, రామూర్తి, వెంకన్న పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం సీజ్

మరిపెడ: మండలంలోని తండా ధర్మారం శివారు అమీర్యా తండాలో నిల్వ చేసిన 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎడ్జర్లకు చెందిన ఓ వ్యాపారి అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి తండాలోని గుగులోతు దూండి ఇంట్లో నిల్వ చేశాడని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు నరేష్, యాస నందీప్ పాల్గొన్నారు.

మందుల బజారులో చోరీ

3.5తులాల బంగారం, రూ.70వేల అపహరణ

మహబూబాబాద్ క్రైం : పట్టణ శివారులోని మందుల బజారులో వల్లపు సురేష్, పద్మ ఇంట్లో శనివారం ఉదయం పదిగంటల ప్రాంతంలో చోరీ జరిగింది. 3.5తులాల బంగారు ఆభరణాలు, రూ.70వేలు నగదును దుండగులు అపహరించుకుపోయారు. బాధితుల కథనం ప్రకారం.. సురేష్ పని నిమిత్తం ఉదయమే వరంగల్ వెళ్లగా పద్మ 9.30 గంటల ప్రాంతంలో పక్కన మంజుల ఇంట్లో వినాయకుడి పూజలో పాల్గొనేందుకు వెళ్లింది. తిరిగి ఇంటికి వచ్చేసరికి బీరువాతో పాటు తన వదిన వరికుప్పల ఎల్లమ్మకు చెందిన రెండు బీరువా తలుపులు తెరిచి సామాన్లు చిందరవందరగా పడిఉండడంతో బీరువాను పరిశీలించింది. అందులోని రెండు తులాల నెక్లెస్, రెండు గ్రాముల ఉంగరం, రూ.10వేలు, ఎల్లమ్మ బీరువాలో ఉన్న తులం పావు బంగారు నగలు, రూ.60వేలు నగదును అపహరించినట్లు గుర్తించి వెంటనే టౌన్ పోలీసులకు సమాచారం అందజేయగా టౌన్ సీఐ జబ్బార్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బావిలో పడి వివాహిత మృతి

నెల్లికుదురు : వ్యవసాయ బావిలో పడి వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలోని మదనతుర్తిలో జరిగింది. ఎస్సై గోదరి రాజ్‌కుమార్ కథనం ప్రకారం.. తుప్పతూరి పద్మ(46) గత నెల రోజుల నుంచి మతిస్థిమితం కోల్పోయి అనారోగ్యంతో బాధపడుతు ఈ నెల 24న ఇంటినుంచి వెళ్లిపోయింది. కుటుంబసభ్యులు చుట్టుపక్కల వెతుకుతుండగా గ్రామ శివారు వ్యవసాయ బావితో శుక్రవారం శవమై తేలిందని తెలిపా రు. మృతురాలికి భర్త వెంకన్న, ముగ్గురు కుమార్తెలున్నారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించినట్లు పేర్కొన్నారు.


మృతి చెందిన పద్మ

పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు ?

దంతాలపల్లి: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో జూన్ 28న హత్యకు గురైన కొంపెల్లి యాకయ్య హత్యలో ప్రధాన నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈనెల 4న హత్యకు బాధ్యులైన వారిలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఐదుగురు పరారీలో ఉండగా ప్రధాన నిందితుడు పోలీసులకు లొంగిపోయినట్లు తెలిసింది.

'గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి'

కురవి: గిరిజన యూనివర్సిటీని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం కురవిలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వెంకన్న, యాకాంబ్రం నాగరాజు, రాము, మంజుల, సుమలత పాల్గొన్నారు.

'ఉక్కు కర్మాగారం మాకొద్దు'

కొత్తగూడ : ఏజెన్సీ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఆదివాసీలను నిర్వాసితులను చేసే బయ్యారం ఉక్కు కర్మాగారం మాకొద్దని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. కొత్తగూడలోని కొమురంభీం నగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన తుడుందెబ్బ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక భారీ పరిశ్రమలు ఆదివాసీ ప్రాంతాల్లోనే నిర్మించారన్నారు. ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేసి ఆదివాసీలను నిర్వాసితులుగా మార్చిన సంఘటలు ఉన్నాయన్నారు. గంగారంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ముఖర్జి, స్వామి, వీరస్వామి, రవి, వెంకటరత్నం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

భక్తిశ్రద్ధలతో విఘ్ననాయకుడికి తొలిరోజు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు ● పలుచోట్ల మండపాలు ఏర్పాటు చేసిన యూత్, స్వచ్ఛంద సంస్థలు


గూడూరులోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు


కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పూజలు


రైల్వేస్టేషన్ ఆవరణలో కేసముద్రంలో ఆదిదేవా వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు

గూడూరు : గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వినాయకుడి విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఘనంగా ఏర్పాటు చేశారు. గూడూరు, చంద్రుగూడెం, గొల్లగూడెం, శివాలయం వీధుల్లో యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో వినాయకుల విగ్రహాలను నెలకొల్పారు. చంద్రుగూడెంలో ఫ్రెండ్స్ సేవా సంస్థ, గూడూరులో వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో విగ్రహాలను ఏర్పా టు చేశారు. కార్యక్రమంలో అంబటి సంపత్, శివరాత్రి సంపత్, శివ, మధు. కొయ్యడ సారంగపాణి పాల్గొన్నారు.

కేసముద్రంలో...

కేసముద్రం : కేసముద్రం మండలంలో వినాయక చవితి సందర్భంగా వీధివీధినా 245 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ మార్కెట్ చరిత్రలో తొలిసారి చైర్‌పర్సన్ బీరవెల్లి ఉమ ఆధ్వర్యంలో వినాయకుడిని నెలకొల్పారు. తొలి రోజు పూజల్లో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మర్రి నారాయణరావు, మోడెం రవీందర్‌గౌడ్, చాంబర్ ప్రధాన కార్యదర్శి చిదిరాల వసంతరావు, వ్యాపారులు, గుమస్తాలు, కార్మికులు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఆది దేవా వెల్ఫేర్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ అల్లం రమ ప్రారంభించారు. స్టేషన్ బజారులో ఏకదంత వెల్ఫేర్, మార్కెట్ రోడ్, ఆర్యవైశ్యభవన్, పెద్దమిల్లు ఆవరణ, అమినాపురంలో గణపయ్యలు కొలువుదీరారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు : మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని గణేష్ మండపాలను పోలీస్‌లు బాంబ్ డిస్పోసల్ టీం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. అనుమతులు తీసుకొని ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.


కేసముద్రంలో ఆదిదేవా మండపం వద్ద అన్నదానం చేస్తున్న ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి

'గిరిజన వర్సిటీ ఏర్పాటు బాధ్యత ఎంపీ, ఎమ్మెల్యేలదే'

కేసముద్రం : జిల్లాకు మంజూరైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు బాధ్యత ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లదేనని పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి అన్నారపు శ్రీధర్ అన్నారు. కేసముద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ మహబూబాబాద్‌కు వచ్చిన సమయంలో గిరిజన యూనివర్సిటీని ప్రకటించారని, తీరా ఇప్పుడు ములుగుకు తరలించడం ఈ ప్రాంత గిరిజనులకు అన్యాయం చేసినట్లేనన్నారు.

సెప్టెంబర్‌లోపు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

డీఆర్‌డీఏ పీడీ వైవీ. గణేష్

డోర్నకల్ : డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామానికి స్వచ్ఛభారత్ కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలను సెప్టెంబర్‌లోపు పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వైవి. గణేష్ సూచించారు. ముల్కలపల్లి గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. మరుగుదొడ్లను ఆర్థిక భారంతో కట్టలేని వారుంటే వెలుగు సమాఖ్య స్త్రీనిధి నుంచి రుణాలను తీసుకుని పూర్తి చేయాలని కోరారు. 200 మరుగుదొడ్లు మంజూరైతే 110 పూర్తయ్యాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చలపతి, వెలుగు ఏపీఎం మాలోతు శంకర్‌నాయక్, ఈజీఎస్ ఏపీవో మాధవి, సీసీలు రాధ, నళిని, సర్పంచ్ తోడేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు

తొర్రూరు (మహబూబాబాద్ జిల్లా) : తొర్రూరు పట్టణంలోని వినాయక మండపాల వద్ద బాంబు స్క్వాడ్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై డి.రమణమూర్తి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయక విగ్రహాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుందన్నారు.పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాంబు స్క్వాడ్ సిబ్బంది అంజయ్య, రామయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


తనిఖీలు నిర్వహిస్తున్న బాంబు స్క్వాడ్

ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఘనంగా గణపతి ప్రతిష్ఠాపన

మడికొండ: కాజీపేట మండల పరిధిలోని మడికొండలో గల ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం గణపతి ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. యూనిట్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో 10 అడుగుల మట్టి వినాయకుడిని సంప్రదాయబద్ధంగా ప్రతిష్టించారు. పూజారి రాంబాబు వేద మంత్రాల నడుమ బ్రాంచి మేనేజర్ వి.రఘుపతిరావు-అమరావతి దంపతులు, ఎడిషన్ ఇన్‌చార్జి ఎస్.శంకర్‌రావు-వాణి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ ఇన్‌చార్జి బైరి అజయ్‌కుమార్, స్టోర్స్ ఇన్‌చార్జి గుండెబోయిన రవి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో సిబ్బంది సహకారంతో పదేళ్లుగా క్రమం తప్పకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు బ్రాంచి మేనేజర్ రఘుపతిరావు తెలిపారు. నవరాత్రుల్లో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పూజలు చేస్తూ గణపతిని కొలుస్తామని చెప్పారు.


ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో గణపతి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న సిబ్బంది

'సర్వీస్ రూల్స్ అమలుకు కృషి చేయాలి'


మహబూబాబాద్‌లో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సరోత్తమ్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జిల్లా బాధ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలుకు కృషి చేయాలని మహబూబాబాద్ పీఆర్టీయూ జిల్లా బాధ్యుడు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమ్‌రెడ్డిని కోరారు. మహబూబాబాద్‌లో శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సరోత్తమ్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్‌రెడ్డి, బద్రినారాయణలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమల్లోకి తీసుకోచ్చి పదోన్నతులు చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. నూతన జిల్లా మహబూబాబాద్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు డు సూరిబాబు, జనగామ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు ఎస్.భాస్కర్, ఎన్.వెంకటేశ్వర్లు, రవికుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వర్‌రావు కోరారు. శనివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు దాటవేత ధోరణితో వ్యవహరించడం తగదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం చర్యలు చేపట్టాలన్నారు. రాజ్యాంగ సవరణ చేసి వర్గీకరణకు ఆమోదం తెలపాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి వెల్పుల రమేష్, మండల అధ్యక్షుడు బచ్చలి వెంకన్న, నాయకులు బొర్ర కుమార్, ఉపేందర్, అనిల్, స్టాలిన్, టైటాస్ పాల్గొన్నారు.

మోడల్ నవోదయ పరీక్ష

దంతాలపల్లి: మండలంలోని పెద్దముప్పారం ప్రాథమిక పాఠశాలలో శనివారం వందకు వందనం సేవా సంస్థ ఆధ్వర్యంలో ఐదో తరగతి విద్యార్థులకు మోడల్ నవోదయ పరీక్ష నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

తొర్రూరు: పట్టణ కేంద్రంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు తోడ్పాటు అందించడానికి సీఎం కేసీఆర్ విరివిగా సహాయ నిధిని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. తొర్రూరుకు చెందిన ఎ.విజయసింహారెడ్డికి రూ.1.25లక్షలు, ఎండీ అబ్బాస్‌కు రూ.50వేలు, వెలికట్టకు చెందిన రామక్కకు రూ.25వేల చెక్కులను అందించారు.

కేసీఆర్ కిట్ల పంపిణీ

దంతాలపల్లి: మండల కేంద్రంలోని 12 సబ్‌సెంటర్లలో 11 మందికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేసినట్లు సీహెచ్‌వో బోడ బాలాజీనాయక్ తెలిపారు. శనివారం స్థానిక పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 435 మంది గర్భిణీలను గుర్తించి ప్రతి నెల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెంకన్న, సత్యనారాయణ, ఇందిర పాల్గొన్నారు.

'ఉక్కు కర్మాగారం మాకొద్దు'

కొత్తగూడ : ఏజెన్సీ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఆదివాసీలను నిర్వాసితులను చేసే బయ్యారం ఉక్కు కర్మాగారం మాకొద్దని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ అన్నారు. కొత్తగూడలోని కొమురంభీం నగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన తుడుందెబ్బ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక భారీ పరిశ్రమలు ఆదివాసీ ప్రాంతాల్లోనే నిర్మించారన్నారు. ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేసీ ఆదివాసీలను నిర్వాసితులుగా మార్చిన సంఘటలు ఉన్నాయన్నారు. గంగారంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ముఖర్జి, స్వామి, వీరస్వామి, రవి, వెంకటరత్నం, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

భక్తిశ్రద్ధలతో విఘ్ననాయకుడికి తొలిరోజు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు ● పలుచోట్ల మండపాలు ఏర్పాటు చేసిన యూత్, స్వచ్ఛంద సంస్థలు



గూడూరులోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద పూజలు



రైల్వేస్టేషన్ ఆవరణలో కేసముద్రంలో ఆదిదేవా వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు

గూడూరు : గూడూరు మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి వినాయకుడి విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఘనంగా ఏర్పాటు చేశారు. గూడూరు, చంద్రుగూడెం, గొల్లగూడెం, శివాలయం వీధుల్లో యువజన సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో వినాయకుల విగ్రహాలను నెలకొల్పారు. చంద్రుగూడెంలో ఫ్రెండ్స్ సేవా సంస్థ, గూడూరులో వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో విగ్రహాలను ఏర్పా టు చేశారు. కార్యక్రమంలో అంబటి సంపత్, శివరాత్రి సంపత్, శివ, మధు. కొయ్యడ సారంగపాణి పాల్గొన్నారు.

కేసముద్రంలో...

కేసముద్రం : కేసముద్రం మండలంలో వినాయక చవితి సందర్భంగా వీధివీధినా 245 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. వ్యవసాయ మార్కెట్ చరిత్రలో తొలిసారి చైర్‌పర్సన్ బీరవెల్లి ఉమ ఆధ్వర్యంలో వినాయకుడిని నెలకొల్పారు. తొలి రోజు పూజల్లో ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మర్రి నారాయణరావు, మోడెం రవీందర్‌గౌడ్, చాంబర్ ప్రధాన కార్యదర్శి చిదిరాల వసంతరావు, వ్యాపారులు, గుమస్తాలు, కార్మికులు పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ ఆవరణలో ఆది దేవా వెల్ఫేర్ ఆధ్వర్యంలో అన్నదానాన్ని ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ డాక్టర్ అల్లం రమ ప్రారంభించారు. స్టేషన్ బజారులో ఏకదంత వెల్ఫేర్, మార్కెట్ రోడ్, ఆర్యవైశ్యభవన్, పెద్దమిల్లు ఆవరణ, అమినాపురంలో గణపయ్యలు కొలువుదీరారు.

నెల్లికుదురులో...

నెల్లికుదురు : మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై రాజ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని గణేష్ మండపాలను పోలీస్‌లు బాంబ్ డిస్పోసల్ టీం ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. అనుమతులు తీసుకొని ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు.



కేసముద్రంలో ఆదిదేవా మండపం వద్ద అన్నదానం చేస్తున్న ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి

'గిరిజన వర్సిటీ ఏర్పాటు బాధ్యత ఎంపీ, ఎమ్మెల్యేలదే'

కేసముద్రం : జిల్లాకు మంజూరైన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు బాధ్యత ఎంపీ సీతారాంనాయక్, ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లదేనని పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి అన్నారపు శ్రీధర్ అన్నారు. కేసముద్రంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ మహబూబాబాద్‌కు వచ్చిన సమయంలో గిరిజన యూనివర్సిటీని ప్రకటించారని, తీరా ఇప్పుడు ములుగుకు తరలించడం ఈ ప్రాంత గిరిజనులకు అన్యాయం చేసినట్లేనన్నారు.

సెప్టెంబర్‌లోపు మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి

డీఆర్‌డీఏ పీడీ వైవీ. గణేష్

డోర్నకల్ : డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామానికి స్వచ్ఛభారత్ కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలను సెప్టెంబర్‌లోపు పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి వైవి. గణేష్ సూచించారు. ముల్కలపల్లి గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. మరుగుదొడ్లను ఆర్థిక భారంతో కట్టలేని వారుంటే వెలుగు సమాఖ్య స్త్రీనిధి నుంచి రుణాలను తీసుకుని పూర్తి చేయాలని కోరారు. 200 మరుగుదొడ్లు మంజూరైతే 110 పూర్తయ్యాయని, సాధ్యమైనంత త్వరగా వాటిని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో చలపతి, వెలుగు ఏపీఎం మాలోతు శంకర్‌నాయక్, ఈజీఎస్ ఏపీవో మాధవి, సీసీలు రాధ, నళిని, సర్పంచ్ తోడేటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో బాంబు స్క్వాడ్ తనిఖీలు

తొర్రూరు (మహబూబాబాద్ జిల్లా) : తొర్రూరు పట్టణంలోని వినాయక మండపాల వద్ద బాంబు స్క్వాడ్ ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై డి.రమణమూర్తి మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయక విగ్రహాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుందన్నారు.పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాంబు స్క్వాడ్ సిబ్బంది అంజయ్య, రామయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తనిఖీలు నిర్వహిస్తున్న బాంబు స్క్వాడ్

ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో ఘనంగా గణపతి ప్రతిష్ఠాపన

మడికొండ: కాజీపేట మండల పరిధిలోని మడికొండలో గల ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం గణపతి ప్రతిష్ఠాపన ఘనంగా జరిగింది. యూనిట్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో 10 అడుగుల మట్టి వినాయకుడిని సంప్రదాయబద్ధంగా ప్రతిష్ఠించారు. పూజారి రాంబాబు వేద మంత్రాల నడుమ బ్రాంచి మేనేజర్ వి.రఘుపతిరావు-అమరావతి దంపతులు, ఎడిషన్ ఇన్‌చార్జి ఎస్.శంకర్‌రావు-వాణి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ ఇన్‌చార్జి బైరి అజయ్‌కుమార్, స్టోర్స్ ఇన్‌చార్జి గుండెబోయిన రవి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు. ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో సిబ్బంది సహకారంతో పదేళ్లుగా క్రమం తప్పకుండా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు బ్రాంచి మేనేజర్ రఘుపతిరావు తెలిపారు. నవరాత్రుల్లో ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం పూజలు చేస్తూ గణపతిని కొలుస్తామని చెప్పారు.



ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో గణపతి ప్రతిష్ఠాపనలో పాల్గొన్న సిబ్బంది

'సర్వీస్ రూల్స్ అమలుకు కృషి చేయాలి'



మహబూబాబాద్‌లో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సరోత్తమ్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జిల్లా బాధ్యులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ అమలుకు కృషి చేయాలని మహబూబాబాద్ పీఆర్టీయూ జిల్లా బాధ్యుడు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమ్‌రెడ్డిని కోరారు. మహబూబాబాద్‌లో శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సరోత్తమ్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్‌రెడ్డి, బద్రి నారాయణలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమల్లోకి తీసుకొచ్చి పదోన్నతులు చేపట్టే విధంగా కృషి చేయాలన్నారు. నూతన జిల్లా మహబూబాబాద్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 20 శాతం హెచ్‌ఆర్‌ఏ వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షు డు సూరిబాబు, జనగామ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు ఎస్.భాస్కర్, ఎన్.వెంకటేశ్వర్లు, రవికుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

రేపు తొర్రూరు ఎంపీడీవో కార్యాలయంలో గ్రీవెన్స్‌సెల్

మహబూబాబాద్ టౌన్ : తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 28న ఉదయం 10:30 గంటలకు నిర్వహించే గ్రీవెన్స్‌సెల్‌కు కలెక్టర్ ప్రీతిమీనా హాజరవుతున్నారని డీఆర్వో డాక్టర్ రాంబాబు శనివారం తెలిపారు. ప్రజల వద్ద నుంచి వినతులను స్వీకరిస్తారని చెప్పారు. అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

'మార్కెట్‌రోడ్‌లో వాహనాలు నిలిపితే జరిమానా'

కేసముద్రం : కేసముద్రంలోని మార్కెట్‌రోడ్‌లో ఉదయం 8 గంటల నుంచి వ్యవసాయ ఉత్పత్తులతో ఏదైనా వాహనం నిలిపివేస్తే సదరు వాహన యజమానికి జరిమానా విధించనున్నట్లు ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి శనివారం హెచ్చరించారు. వ్యవసాయ మార్కెట్లో ఈ-నామ్ విధానంలో కొనుగోళ్లు జరుపుతున్నందున రైతులంతా ఉదయం 8 గంటలలోపే సరుకులు తీసుకురావాలని ఆయన కోరారు. 8 గంటల తర్వాత మార్కెట్ గేట్లు మూసి వేస్తున్నట్లు చెప్పారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక

నెల్లికుదురు : మండలంలోని చిన్నముప్పారం, నర్సింహులగూడెం గ్రామకమిటీలను శనివారం నియమించినట్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు హెచ్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బైరు అశోక్‌గౌడ్ తెలిపారు. చిన్నముప్పారం గ్రామశాఖ అధ్యక్షుడిగా కామినేని భిక్షం, ఉపాధ్యక్షుడిగా బానాల యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా గండి రాంమూర్తి, కోశాధికారిగా పాశం వెంకటయ్య, బూత్ అధ్యక్షులుగా దొనపర్తి వెంకటేశ్వర్లు, వీరేశం, సుధాకర్‌రెడ్డి, రాములు, నర్సింహులగూడెం అధ్యక్షుడిగా బండి నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా వెల్తూరి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా గజ్జోజు నరేంద్రచారి, కోశాధికారిగా నర్సయ్య, బూత్ అధ్యక్షులుగా నవీన్, అయిలయ్యలను నియమించినట్లు తెలిపారు.





కే భిక్షం, బీ నర్సయ్య

ఆంధ్రజ్యోతి
తొర్రూరు
5
మహబూబాబాద్‌। ఆదివారం 27 ఆగస్టు 2017
తొర్రూరు । నర్సింహులపేట । దంతాలపల్లి । పెద్ద వంగర । మరిపెడ । చిన్నగూడూరు ।

మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

తొర్రూరు: మహిళలు ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ కర్నె సోమయ్య కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని లయన్స్‌భవన్‌లో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఐరన్ ఫౌడర్ డబ్బాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. ప్రవాలకు ప్రభుత్వా ఆస్పత్రులకు వెళ్లాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు మహిళల ఆరోగ్యాన్ని కాపాడడానికి తోడ్పాటును అందించడం అభినందనీయమన్నారు. అనంతరం మహిళలకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు కళావతి, సత్య, సుకన్య, రమ, సరిత, శోభ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా గణపతి ఉత్సవాలు


కుమ్మరికుంట్లలో పూజలో పాల్గొన్న భక్తులు

తొర్రూరు: డివిజన్ వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా వాడవాడలా గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. నవరాత్రులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. పట్టణ కేంద్రంలో వెంకటాపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం టి.స్వాతి శుక్రవారం వినాయక చవితి వేడుకలను వినూత్న రీతిలో నిర్వహించారు. ఆకులు పూలతో వినాయకుడి ప్రతిమ ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక వేడుకలు నిర్వహించడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.

మరిపెడలో..

మరిపెడ: మండలంలో శుక్రవారం వాడ వాడల్లో వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసి వినాయకుడుకి పత్రితో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఉరుకొండ అశోక్, రాకేష్, యాదగిరి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు గూడురు శ్రీను దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


మరిపెడలో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న జనవిజ్ఞాన వేదిక నాయకులు

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండలంలో శుక్రవారం గణనాథుడు కొలువు దీరాడు. మండల కేంద్రంలో 35 గణపతి విగ్రహాలు ఏర్పాటు చేశారు. మండలంలో సుమారు 225 విగ్రహాలను ఏర్పాటు చేశారు.

నర్సింహులపేటలో..

నర్సింహులపేట: గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంతో పాటు బొజ్జన్నపేట, కౌసల్యదేవిపల్లి, జయపురం, కొమ్ములవంచ, రామన్నగూడెం, ముంగిమడుగు, పెద్దనాగారం, వంతడుపల గ్రామాల్లో గణపయ్య కొలువుదీరి పూజలు అందుకుంటున్నాడు.

చిన్నగూడూరులో..

చిన్నగూడూరు: గణపతి నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని గ్రామాల్లో శుక్రవారం వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు. మండపాల వద్ద ఎటువంటి అసౌకర్యమైన కార్యకలాపాలు నిర్వహించవద్దని ఎస్ఐ.చీరాల అరుణ్‌కుమార్ శనివారం భక్త మండలిలను ఆదేశించారు. మండలంలోని ఉగ్గంపల్లిలో జరిగిన వేడుకల్లో రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవిచంద్ర, షేక్ ఆయూబ్ పాషా, గంట్ల మహిపాల్ రెడ్డి, వల్లూరి వెంకటరెడ్డి,చెన్నారెడ్డి, తక్కెలపల్లి దేవేందర్ రావు, హుస్సెన్ నాయక్, కరె ధారసింగ్ పాల్గొన్నారు.


మరిపెడలో పద్మశాలి సంఘం ఆధ్వర్యం పూజలు చేస్తున్న దృశ్యం

మండపాల వద్ద డీజేలు నిషేధం : డీఎస్పీ రాజారత్నం

దంతాలపల్లి: వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతులు లేదని తొర్రూరు డీఎస్పీ రాజారత్నం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. వినాయక చవితి సందర్భంగా ఏలాంటి ఇబ్బందులు కలిగించిన చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ప్రజలు శాంతియుతంగా వినాయక నిమజ్జనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీఐచేరాలు, ఏఎస్సై అఫ్జల్ పాల్గొన్నారు.

నిర్వాహకులకు పోలీసుల కౌన్సిలింగ్

తొర్రూరు: పట్టణ కేంద్రంలో శుక్రవారం డీజే నిర్వహకులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై డి.రమణమూర్తి మాట్లాడుతూ ఉత్సవాల్లో డీజే వినియోగానికి అనుమతి లేదన్నారు. డిజే నిర్వహకులు వినాయక ఉత్సవాల ఊరేగింపులకు డీజేను సమకూర్చి ఇబ్బందులకు గురికావద్దని సూచించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

తొర్రూరు: కాంట్రిబ్యూషన్ పింఛన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడుపి.వేణుమాధవరెడ్డి కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని జడ్పీఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ రూపొందించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులంతా సామూహిక సెలవుకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో జి.పురుషోత్తం రెడ్డి, ఆర్.యాకయ్య, విప్లవరెడ్డి, చంద్రశేఖర్, వేణు, శివకుమార్, రవీందర్, ముత్తిలింగం, శ్రీధర్‌రెడ్డి, యాకాంబ్రం, జనార్దన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండల కేంద్రంలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆసంఘం జిల్లా అధ్యక్షుడు హరికిషన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో బుచ్చయ్య, అక్కిరెడ్డి వెంకట్‌రెడ్డి, పూర్ణచందర్, చంద్రశేఖర్, గుర్రం వెంకన్న, యాకయ్య, శ్రీనివాస్, రాంరెడ్డి, బ్రహ్మానంధరెడ్డి, దర్గయ్య, యాకమల్లు, ఫీరోజ్, యాకూబ్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

మరిపెడ: ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన మెడికో విద్యార్థి గుగులోతు మనోజ్‌కృష్ణ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ తాళ్లపల్లి రాణిశ్రీనివాస్, సర్పంచ్ పానుగోతు రాంలాల్, ఎంపీటీసీలు కేలోతు వస్రాం, జినుక మంజుల ఉదయ్ ఉన్నారు. విద్యార్థులు క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకొవడం పరిష్కారం కాదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాటోతు రామచంద్రునాయక్ అన్నారు.మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఐలమల్లు, బిక్నానాయక్, జగదీష్, ఉప్పలయ్య, భూక్య వెంకన్న, శ్యామ్, వినోద్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

మాజీ ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నర్సింహులపేట: మాజీ ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్‌ల యునైటెడ్ ఫోరం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ వరప్రసాద్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరం మండల కన్వీనర్ బండ భిక్షంరెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనంగా నెలకు రూ. 5వేలు జీవిత కాలం ఇవ్వాలన్నారు. సెప్టెంబర్ 1న జరిగే వరంగల్ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మేరుగు శంకర్‌గౌడ్, మార్క రమేష్, మూల ధనమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మిరియాల వెంకన్న, పుప్పాల రవీందర్, గునిగంటి మోహన్, కన్నే యాకయ్య, ముడావత్ వెంకన్న, జింకల బిక్షం, పాపానాయక్, జ్యోతి వాసునాయక్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి


ఖాళీ ప్లేట్స్‌తో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

దంతాలపల్లి: తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని బీరిశెట్టిగూడెం శివారు వాల్యతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం ఖాళీ ప్లేట్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు మూడు నెలల నుంచి పాఠశాలకు నల్లా రావడం లేదన్నారు. మధ్యాహ్న భోజనం ఏజేన్సీ వారు సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి సరఫరా చేయాలని కోరారు.

'ఎర్రబెల్లిపై విమర్శలు మానుకోవాలి'

తొర్రూరు: ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావుపై కాంగ్రెస్ నాయకుడు జంగా రాఘవరెడ్డి అర్థ రహిత విమర్శలు చేయడం మానుకోవాలని టీఆర్‌ఎస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొనుగోటి సోమేశ్వర్‌రావు కోరారు. శనివారం పట్టణ కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజీనామా చేయాలని జంగా కోరడం హాస్యాస్పదమన్నారు. దమ్ముంటే రాబోయే ఎన్నికల్లో ఎర్రబెల్లిపై పోటీ చేసి డిపాజిట్ దక్కించుకోవాలని సవాల్ విసిరారు. జంగాకు చిత్తశుద్ధి ఉంటే కోర్టులను ఆశ్రయించకుండా డీసీసీబీలో అవినీతి జరుగలేదని నిరూపించుకోవాలన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ కొమురయ్య, తొర్రూరు సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, నాయకులు మంగళపల్లి శ్రీనివాస్, ధరావత్ సోమన్న, బిందు శ్రీనివాస్, బిజ్జాల అనిల్, కాలు నాయక్, ఎస్.కె.అంకూస్, భాస్కర్, రాములు, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధర్ థెరిస్సా సేవలు మరువలేనివి

తొర్రూరు: సమాజంలో మధర్ థెరిస్సా సేవలు మరువలేనివని తొర్రూరు సర్పంచ్ ధరావత్‌రాజేష్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని జీపీ భవనం వద్ద థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ థెరిస్సా సేవలతో సమాజానికి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు బిజ్జాల అనిల్, సురేందర్, కొలుపుల శంకర్, ఈవో కర్ణాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్ద చెరువులో నీటి సామర్థ్యం పరిశీలన

నర్సింహులపేట: మండల కేంద్రంలోని పెద్దచెరువులోని నీటి సామర్థ్యాన్ని తహసీల్దార్ వరప్రసాద్‌రావు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగు కోసం కొందరు రైతులు నీటిని విడుదల చేయాలని కోరగా మరి కొందరు వద్దని అంటున్నారన్నారు. నీటి విడుదల కోసం ఇరిగేషన్ అధికారులకు నివేదిక అంద జేస్తామన్నారు. కార్యక్రమంలో గిర్దావర్ నందనాయక్, వీఆర్వో, వీఆర్‌ఏలు నర్సయ్య, సుధాకర్, చోటు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా విమర్శలు తిప్పికొట్టాలి

చిన్నగూడూరు: డోర్నకల్ అభివృద్ధి కోసం అనునిత్యం పనిచేస్తున్న స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్‌పై సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు ఆరోపణల్ని టీఆర్‌ఎస్ శ్రేణులు తిప్పికొట్టాలని ఆపార్టీ యువజన విభాగం డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి రవిచంద్ర పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఆయన మాట్లాడారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

చిన్నగూడూరు: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన అండర్-14, అండర్ -17 మండల స్థాయి క్రీడాపోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థునులను ఎంపిక చేసినట్లు ఇన్‌చార్జి ఎంఈవో బూర వెంకన్న గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఈ నెల 6, 7 తేదిల్లో డోర్నకల్‌లో జోనల్‌స్థాయి పోటీలు నిర్వహిస్తారన్నారు.

కల్వర్టుకు మరమ్మతు చేయాలి

దంతాలపల్లి: మండలంలోని దాట్ల ఉన్నత పాఠశాల ఎదుట ఉన్న రోడ్డు కల్వర్టుకు మరమ్మతు చేయాలని గ్రామస్థులు ఉప్పలయ్య, బాలరాజు, వెంకటయ్య, బార్కెన్, సురేష్ కోరారు. శనివారం గ్రామంలో వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డుపై ఉన్న కల్వర్టు గుంతల మయంగా మారిందన్నారు. వెంటనే సంబంధిత అధికారులు కల్వర్టు పునర్నిర్మాణం చేయాలని కోరారు.

లక్కమారి సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

దంతాలపల్లి: లక్కమారి సంఘం గున్నేపల్లి గ్రామకమిటీని ఎన్నుకున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కొట్టెం మహేందర్ తెలిపారు. అధ్యక్షుడిగా మేడిద రాంమూర్తి, ఉపాధ్యక్షుడిగా కొనుకటి మల్లారెడ్డి, ప్రధానకార్యదర్శులుగా వెంకట్‌రెడ్డి, ముత్తిరెడ్డిని ఎన్నుకున్నారు.

'అర్హులైన పూసల కులస్థులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి'

మహబూబాబాద్ టౌన్ : అర్హులైన పూసల కులస్థులకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్రకోల ఉప్పలస్వామి డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని హర్ష ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సబ్సిడీ రుణాలు అందించడంతో పాటు పింఛన్ రూ.2వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పూసల కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నారు. సమావేశంలో హరికృష్ణ, ఐలయ్య, కోనేటి భిక్షపతి, శ్రావణ్, ఉప్పలయ్య, వీరన్న, నల్లబోలు శ్రీనివాస్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలి



మహబూబాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న ఏసురత్నం

తెలంగాణ మునిసిపల్ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకుడు ఏసురత్నం

మహబూబాబాద్ టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్, నగర పంచాయతీల్లో పని చేస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బంది సర్వీసులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ మునిసిపల్ ఉద్యోగుల సంఘం జేఏసీ రాష్ట్ర నాయకుడు, ఏజీటీయూసీ నాయకుడు కె. ఏసురత్నం డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక ఏళ్లుగా చాలీచాలనీ వేతనాలతో సిబ్బంది పని చేస్తున్నారని వాపోయారు. జీవో నెంబర్ 14అమలు చేసి దీర్ఘకాలికంగా మునిసిపాలిటీల్లో పని చేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని సూచించారు. సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సదరు డిమాండ్లతో ఆగస్టు 29,30 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా టోకెన్ సమ్మెను నిర్వహించనున్నట్లు చెప్పారు. సీపీఐ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో పూర్తి స్థాయి ఉద్యోగులు లేకపోవడంతో పాలన కుంటుపడుతోందని చెప్పారు. సింగు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మునిసిపల్ మేనేజర్ రాజన్న, ఆర్. సుధాకర్, శ్రీనివాస్, శ్రీను, కుందారపు శ్రీను, కిషోర్‌కుమార్, నాగేశ్వర్‌రావు, నవీన్, శ్రావణ్, వెంకట్, ఎల్లయ్య, ఆదాం పాల్గొన్నారు.

సింగపూర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు

మహబూబాబాద్ టౌన్ : సింగపూర్‌లో టుగెదర్ ఆఫ్ సింగపూర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అక్కడ స్థిరపడ్డ తెలుగు రాష్ట్రాల ప్రజలు గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా శుక్రవారం సింగపూర్‌లో గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి సంప్రదాయ బద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు కట్టారాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మర్రి వెంకటరమణరెడ్డి, అభిషేక్‌రెడ్డి, కృష్ణ ప్రసాద్, స్వాతిరెడ్డి, ప్రియారెడ్డి, లావణ్య, సౌజన్య, మమత, అనిత పాల్గొన్నారు.



సింగపూర్‌లో గణేష్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న తెలుగు మహిళలు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలి

సైన్స్‌పై అవగాహన పెంపొందించాలి : జేసీ దామోదర్‌రెడ్డి



జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్‌లో మాట్లాడుతున్న జేసీ దామోదర్‌రెడ్డి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు తమలో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తూ విద్యారంగంలో రాణించాలని జేసీ దామోదర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ మోడల్ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో శనివారం శాస్త్రం-సమాజంపై విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జేసీ దామోదర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ... ఆధునిక ప్రపంచంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తున్నప్పటికీ మూఢనమ్మకాలపై ప్రజల్లో అవగాహన లేకపోవటంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంపొందించుకొని మూఢనమ్మకాలతో కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు, ప్రజలకు వివరించాలన్నారు. ప్రొఫెసర్ ఎ.రామచంద్రయ్య శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. టీఏఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కె.లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు బానోత్ నెహ్రూనాయక్, డాక్టర్ ఎం.రాములు, ప్రిన్సిపాల్ అమరావతి, జేవీవీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టి.బ్రహ్మం, ఎల్.దయానంద్, గౌరవ అధ్యక్షుడు నాగయ్య, మంగపతిరావు, మహేష్, స్వప్న, రామచంద్ర, ఉమాదేవి, సాహితీశ్రీనివాస్, సునిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నలంద డిగ్రీ కళాశాలలో...

నలంద డిగ్రీ కళాశాలలో జేవీవీ ఆధ్వర్యంలో శాస్త్రం-సమాజం అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో నిట్ ప్రొఫెసర్ రామచంద్రయ్య మాట్లాడుతూ సైన్స్ అనేది ప్రకృతి సూత్రాలకు లోబడి పనిచేస్తుందన్నారు.

ఎందుకు, ఏమిటి, ఎలా అనే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, ఆనంద్‌కుమార్, రాములు, రామరాజు, బుర్ర గోవర్ధన్, శ్రీపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

'నేను సైతం' దంపతులకు ఘన సన్మానం

మహబూబాబాద్ టౌన్ : మానుకోటలో శనివారం 'నేను సైతం' దంపతులు సుభానీ, సలీమాలను వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండల ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ముస్లిం దంపతులు మట్టి వినాయకవిగ్రహాలు, హరితహారంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నా రు. ఈ నేపథ్యంలో నెక్కొండ ప్రజాప్రతినిధులు, ఎంపీపీల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ గటిక అజయ్‌కుమార్ నేతృత్వంలో నేను సైతం దంపతులను శాలువాలతో సత్కరించారు. పది సంవత్సరాలు చేస్తున్న నేనుసైతం సామాజిక సేవలు భేష్ అని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు షేక్. అబ్దుల్‌నబీ, యాకయ్య, మహబూబ్‌పాష, సలీం, దర్శనం రామకృష్ణ, సుధాకర్, యుగేంధర్, శివరాజ్ పాల్గొన్నారు.



'నేను సైతం' దంపతులు సుభానీ, సలీమాలను సన్మానిస్తున్న నెక్కొండ ఎంపీపీ అజయ్‌కుమార్

మానుకోటలోనే గిరిజన యూనివర్శిటీ ఏర్పాటు చేయాలి

బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకన్ననాయక్

మహబూబాబాద్ రూరల్ : జిల్లా కేంద్రంలోనే గిరిజన యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని జీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు గుగులోతు వెంకన్ననాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. కేంద్రం రాష్ట్రానికి గిరిజన విశ్వవిద్యాలయం కేటాయించిందని, రాష్ట్రంలోనే అత్యధిక గిరిజనులు ఉన్న జిల్లాలోనే ఆ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంత గిరిజన ఎమ్మెల్యేలు డీఎస్.రెడ్యానాయక్, బానోత్ శంకర్‌నాయక్‌లు యూనివర్శిటీని ములుగు తరలించే ప్రయత్నం చేస్తుంటే నోరు ఎందుకు మెదపడం లేదని విమర్శించారు. యూనివర్శిటీని వేరే ప్రాంతాలకు తరలిస్తే సహించేది లేదన్నారు. యూనివర్శిటీ ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం మూడో రోజుకు చేరినట్లు చెప్పారు. దీక్షలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలునాయక్, మాలిక్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, రావుల బస్వయ్య, భద్రయ్య, లింగ్యానాయక్, అక్షయ్ రవి రాథోడ్, పరమేష్ పాల్గొన్నారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న గిరిజన మోర్చా నేతలు

ఏబీవీపీ పట్టణ కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : మహబూబాబాద్ పట్టణ అఖిల భారత విద్యార్థి పరిషత్ కమిటీని ఎన్నుకున్నట్లు జిల్లా కన్వీనర్ ఎనగందుల శ్రావణ్ తెలిపారు. పట్టణంలోని వాసవి డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో భాగ్ కన్వీనర్‌గా రాజబోయిన నవీన్, కార్యదర్శిగా బొల్లంపల్లి సతీష్, ఉపాధ్యక్షులుగా రాజు, సాయి, సంయుక్త కార్యదర్శులుగా ప్రశాంత్, గోపి, కల్యాణ్, కార్యవర్గ సభ్యులుగా రమేష్, నరేష్, సాయి, మీడియ ఇన్‌చార్జిగా చక్రి, మహిళా ఇన్‌చార్జిగా ఉమలను ఎన్నుకున్నట్లు తెలిపారు. సమావేశంలో అల్లెపు రజినీకాంత్, నరేష్, శరత్, మోతీలాల్, వెంకటేష్ పాల్గొన్నారు.

రాజయ్యను పరామర్శించిన టీడీపీ నేతలు

మహబూబాబాద్ రూరల్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన టీడీపీ రైతుసంఘం మండలాధ్యక్షుడు గూడ రాజయ్యను శనివారం టీడీపీ మండలాధ్యక్షులు కొండపల్లి రాంచందర్‌రావు, జిల్లా కార్యదర్శి భూక్య సునితీమంగీలాల్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తల సంక్షేమ నిధి నుంచి రాజయ్యకు ఆర్థికసాయం అందించడానికిత కృషి చేస్తామని చెప్పారు. పరామర్శించిన వారిలో వెంకటనారాయణ, బోడ సుమన్, బానోత్ రాములు ఉన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి నిందితులు?

మహబూబాబాద్ క్రైం : మహబూబాబాద్ టౌన్ పోలీసుల అదుపులో ఆరుగురు గంజాయి నిందితులు ఉన్నట్లు సమాచారం. జిల్లా కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతంలో వాహనాలు తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా ఉన్న పట్టణానికి చెందిన ఓ మహిళ మరో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా కురవి మండలంలోని మరో ముగ్గురితో కలిసి గంజాయి వ్యాపారం చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు తెలుస్తోంది. కాగా, ఈ విషయాన్ని పోలీసులు ధ్రువీకరించలేదు.

ఉద్యోగ భద్రత కల్పించాలి : జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలోని మండల సమాఖ్య కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు పుష్పలత ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ 11 రోజుల నుంచి మహబూబాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలేదీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల సమాఖ్యలో అకౌంటెంట్లు, అపరేటర్లు, అటెండర్‌లు 12 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని చెప్పారు. నెలకు 18 వేలు ఇవ్వాలని, ఆరోగ్యబీమా, హెల్త్‌కార్డులు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, శ్రీనిధి నుంచి ఇన్సెంటివ్‌లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో కోటేశ్వర్‌రావు, శ్రీలత, జననీదేవి, నిర్మల, శారద, రవికుమార్, మమత, రజిత, సుజాత, రేణుక, శోభ పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దు కోసం ఉమ్మడిగా ఉద్యమించాలి'

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోసం అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఉమ్మడిగా ఉద్యమించాలని పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పులి దేవేందర్ అన్నారు. జిల్లా కేం ద్రంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ 1నుంచి రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మూకుమ్మడిగా ర్యాలీలు, ధర్నాలు చేపట్టి సంఘాల సత్తాచాటి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాల న్నారు. ఈ సమావేశంలో నాయకులు కుమారస్వామి, ఆదిరెడ్డి, నవీన్, రవీందర్, రాంజీ, మంగీలాల్, మస్తాన్, సురేష్ పాల్గొన్నారు.



మహబూబాబాద్ సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

కొలువు దీరిన గణనాథులు



మహబూబాబాద్ పట్టణంలో కొలువైన వినాయకుడు

ఊరూరా ఆరంభమైన వేడుకలు

పాల్గొన్న మానుకోట, తొర్రూర్ ఎమ్మెల్యేలు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండల కేంద్రాలు, గ్రామాలు, తండాలు, వీధుల్లో ప్రత్యేకంగా ఆలంకరించిన మండపాలలో గణనాధుడు కొలువుతీరాడు. జిల్లాలో మొత్తం 2192 విగ్రహాలను ప్రతిష్టించడం జరగింది. విఘ్నేశ్వరుడి నవరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మండపాలలో మిరిమిట్లు కొలిపే విద్యుత్ దీపాలంకరణల మధ్య ఆదిదేవుడు పూజలందుకుంటున్నాడు. గతంలో ఎన్నడూ లేని విధంగా వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఆ దిశగానే నిర్వాహకులు సాధ్యమైనంత వరకు మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టంచడం జరిగింది. దీంతో పాటు ఇళ్లలో పూజించుకునే భక్తులు మట్టి విగ్రహాలనే ప్రతిష్టించుకోవడం హర్షించదగిన విషయం. చిన్న పిల్లల నుంచి మొదలుకుని ప్రజాప్రతినిధుల వరకు సబ్బండ వర్గాలు, కుల మతాలకు అతీతంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ.. పూజలు నిర్వహించారు. మండపాల వద్ద గణనాధుడి భక్తి గీతాలు భక్తులను ఆలరించాయి. గణనాధుడికి పంచామృతం, దూప,దీప, నైవేద్యములతో పాటు అతిప్రీతికరమైన వెలగ పండు, అరటి పండ్లు, ఉండ్రాళ్లను నైవేద్యంగా భక్తులు సమర్పించారు.

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కంకరబోడ్, మూడుకొట్లు, ఇందిరా నగర్ కాలనీ, కన్యకాపరమేశ్వరి దేవాలయం, లక్ష్మీ థియేటర్, మార్వాడి సత్రం, రైల్వే క్వార్టర్స్, కూరగాయల మార్కెట్, హౌసింగ్‌బోర్డ్ కాలనీ, తొర్రూరు బస్టాండ్‌లతో పాటు వీధివీధిన ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు, నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో పాటు మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లిలో ఎంపీపీ గోనె ఉమారాణి, ఆయా గ్రామల్లో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గార్ల మండల క్రేంధంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ వెంకట్‌లాల్, జడ్పీటీసీ మాధవి, సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో మొదటిసారిగా వినాయక ఉత్సవాలను మార్కెట్ చైర్‌పర్సన్ బీరవెల్లి ఉమ, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బీరవెల్లి భరత్ కుమార్‌రెడ్డి ప్రారంభించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ మండలాలు, గ్రామాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగిన వినాయక వేడుకల్లో ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో నిర్వహించిన వినాయక ఉత్సవాల్లో జిల్లా రైస్ మిల్లర్‌ల సంఘం అధ్యక్షుడు డీఎస్.రవిచంద్ర, బీచరాజుపల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, మరిపెడలో సర్పంచ్ రాంలాల్ పాల్గొన్నారు. కొత్తగూడలో వైస్ ఎంపీపీ పూల యాదగిరి, బయ్యారంలో ఎంపీపీ జయశ్రీ, కురవిలో వీరభద్రస్వామి దేవాలయంలో ఈవో రాజేంద్రంలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్





మహబూబాబాద్ పట్టణంలో కొలువుదీరిన గణనాథులు

మండలాల వారీగా విగ్రహాల ఏర్పాటు..

మహబూబాబాద్ టౌన్	87
మహబూబాబాద్ రూరల్	09
కేసముద్రం	17
గూడూరు	234
బయ్యారం	28
గంగారం	5
దోర్నకల్	103
కొత్తగూడ	44
కురవి	238
గార్ల	115
తొర్రూరు	175
నర్సింహులపేట	85
పెద్దవంగర	93
దంతాలపల్లి	18
చిన్నగూడూరు	46
మరిపెడ	207
నెల్లికుదురు	188
మొత్తం :	2192

తొర్రూరులో...

తొర్రూరు : వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన పూజల్లో పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుడి కృపతో సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో తొర్రూరు సర్పంచ్ ధరావత్ రాజేష్‌నాయక్, ఎంపీపీ కర్నె సోమయ్య, ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఎన్.కొమురయ్య, టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, మంగళపల్లి శ్రీనివాస్, దొంగరి రేవతి శంకర్, బి.అనిల్, కుర్ర శ్రీనివాస్, అంకూస్, యూత్ ప్రతినిధులు వజినపల్లి అనిల్‌కుమార్, గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వివిధ గ్రామాల్లో వేడుకలు...

వినాయక చవితి వేడుకలు పెద్దవంగర మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. యువకుల కేరింతల మధ్య విగ్రహాలను మండపాల వద్దకు తరలించి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ ప్రతిష్టించి పూజలు నిర్వహించారు.

మార్కెట్లో పబ్లిక్ వైఫై

రోజూ అరగంటపాటు ఉచితం

7 యాక్సస్ పాయింట్ల ఏర్పాటు

2వేల మంది వినియోగదారుల సామర్థ్యం

కేసముద్రం : మారుతున్న కాలానికగునుంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సైతం అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటోంది. మార్కెట్ యార్డుకు వచ్చే వ్యాపారులు, కార్మికులు, రైతులకు ఉచిత వైఫై సేవలను మార్కెట్ పాలకమండలి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈనెల 18 నుంచి మార్కెట్లో ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఈ-నామ్) విధానంలో ఖరీదులు చేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సరుకులకు ఆన్‌లైన్‌లో వేలం పాడేందుకు వ్యాపారుల మొబైల్‌లకు ఇంటర్‌నెట్ సౌకర్యం కోసం బీఎస్ఎన్ఎల్ సంస్థకు చెందిన ఇంటర్‌నెట్ కనెక్షన్‌ను రూ.8లక్షల వ్యయంతో మార్కెట్‌లో ఏర్పాటు చేశారు. ఈ కనెక్షన్‌ను హైదరాబాద్‌కు చెందిన క్వార్జన్ వైరస్ సొల్యూషన్స్ సంస్థ నిర్వహిస్తోంది. పబ్లిక్ వైఫై సేవల కోసం యార్డులో ఏడు యాక్సస్ పాయింట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో వైఫై యాక్సస్ పాయింట్ 120 మీటర్ల పరిధిలో ఉండి వర్షం, ఎండ, గాలిలో తేమతో సంబంధం లేకుండా వైఫై సిగ్నల్స్‌ను అందించగలదు. ఒక్కో యాక్సస్ పాయింట్ పరికరానికి 300 నుంచి 350 మంది యూజర్లు ఒకేసారి కనెక్ట్ అయ్యే సామర్థ్యం కలదు. మార్కెట్ యార్డులోని అన్ని యాక్సస్ పాయింట్లకు 2వేల మంది యూజర్లు ఏకకాలంలో అనుసంధానమయ్యే వీలుంది. మార్కెట్‌లో లైసెన్సు ఉన్న వ్యాపారుల మొబైల్‌లకు మాత్రం 10 మెగాబైట్స్ పర్ సెకండ్ (ఎంబీపీఎస్) వేగంతో ఉచితంగా ఇంటర్‌నెట్ అందిస్తున్నారు. ఇక వ్యాపారేతరులు ఎవరైనా మార్కెట్లోని పబ్లిక్ వైఫై ద్వారా 2 ఎంబీపీఎస్ వేగంతో ఉచితంగా ఇంటర్‌నెట్ సేవలను పొందే ఏర్పాటు చేశారు. ఈ సేవలను పొందేందుకు మొబైల్‌లో వైఫై విభాగంలో మార్కెట్ వైఫైని ఎంచుకుని సెల్ నెంబర్‌ను ఎంటర్ చేసి సెల్‌కు వచ్చే వన్‌టైం పాస్‌వర్డ్ (ఓటీపీ)ని తిరిగి మొబైల్‌లో నమోదు చేస్తే వారికి ఉచితంగా ఇంటర్‌నెట్ సేవలు అందుతాయి. ఇలా రోజుకు అరగంటపాటు సేవలు లభిస్తాయి. ప్రతీ 24గంటల అనంతరం మళ్లీ మార్కెట్లోని వైఫై ద్వారా అరగంటపాటు ఫ్రీగా ఇంటర్‌నెట్ సేవలు పొందే వీలుంది.

రైతుల కోసమే ఉచిత వైఫై...

- బీరవెల్లి ఉమాభరత్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్



మార్కెట్ యార్డులో రైతుల కోసమే పబ్లిక్ వైఫైని ఏర్పాటు చేశాం. వివిధ ప్రాంతాల్లోని ధరలు, వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని రైతులు పొందవచ్చు.





కేసముద్రం మార్కెట్ షెడ్డులో ఏర్పాటు చేసిన ఇంటర్‌నెట్ వైఫై యాక్సస్ పాయింట్, వైఫై పాయింట్ల ప్రదేశాలు

ఉత్తమ అధ్యాపకుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్ : జిల్లాలోని ఉత్తమ ప్రైవేట్ అధ్యాపకుల ఎంపికకు దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చారుగుండ్ల ప్రసాద్, రమేష్ శనివారం తెలిపారు. టీజీపీఎల్ఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ప్రైవేట్ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ :9849482514, 8121745505 నెంబర్‌ను సంప్రదించాలని వెల్లడించారు.

ఐటీఐలో ప్రవేశం కోసం దరఖాస్తులు

జిల్లాలో రెండో విడత ఐటీఐ ప్రవేశాల కోసం ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మహబూబాబాద్ ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బి.దామోదర్‌రాజు శనివారం తెలిపారు. రాష్ట్ర ఉపాధి శిక్షణ శాఖ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో మొదటి విడత ప్రవేశం అనంతరం మిగిలిపోయిన ఖాళీలకు రెండో విడతలో ప్రవేశం పొందేందుకు అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. https//iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాల్సిందే..

ప్రజాభిప్రాయ సేకరణలో భిన్నవర్గాల మద్దతు

తెలంగాణకే వరప్రదాయిని : సీఈ వెంకటేశ్వర్లు

చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది : మంథని ఎమ్మెల్యే మధు

డీపీఆర్‌ను తక్షణమే ప్రజల ముందుంచాలి : మాజీ మంత్రి శ్రీధర్‌బాబు

జిల్లాకు ప్రయోజనం శూన్యం : టీడీపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు



ప్రజాభిప్రాయ సేకరణలో మాట్లాడుతున్న కలెక్టర్ మురళి

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : 'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని... ప్రాజెక్టు పూర్తయితే సాగు, తాగునీటితో పాటు కులవృత్తులకు జీవం పోసినట్లు అవుతుంది... ఎలాంటి పర్యావరణ నష్టం లేని కాళేశ్వరం ప్రాజెక్టును తక్షణమే పూర్తిచేయాలి...' అని ప్రజలు, ప్రజాప్రతినిధులు తమ ఆమోదం తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని ఏఎస్సార్ గార్డెన్‌లో శనివారం కాలుష్యనియంత్రణ మండలి, తెలంగాణ నీటిపారుదల శాఖ సంయుక్తంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్దఎత్తున రైతులు, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్టును చీఫ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు పరిచయం చేశారు. ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ చేసి మహదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద కొత్త ప్రాజెక్టు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించడంతో వృథాగా పోతున్న ప్రాణహిత, గోదావరి నీటిని ఒడిసిపట్టి ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోసేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుందన్నారు.

కన్నెపల్లి వద్ద 11 మోటార్లను ఉపయోగించే పంపుహౌస్‌తో పాటు అన్నారం, సుందిళ్ల వద్ద మరో రెండు పంపుహౌస్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కన్నెపల్లి పంపుహౌస్ నుంచి రోజుకు 2 టీఎంసీల చొప్పున 90 రోజుల పాటు 180 టీఎంసీల నీటిని ఎగువ ప్రాంతాలకు ఎత్తిపోయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఎల్లంపల్లి మిడ్ మానేరు, ఎస్సారెస్పీలకు నీటిని అందిస్తామని చెప్పారు. దీంతో 18లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించనుండగా, మరో 18లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును రీడిజైన్ చేయడం జరిగిందని సీఈ వివరించారు. పర్యావరణ కన్సల్టెన్సీ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ మేడిగడ్డప్రాజెక్టు ద్వారా పర్యావరణానికి ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. వర్షాలు, జంతువులు, నేల, మట్టి తదితర వాటికి పరిమితమని తెలిపారు. ఈప్రాజెక్టు వల్ల చుట్టూ 10కి.మీ పరిధిలో నీటి నిల్వలుఉంటాయని రామకృష్ణ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మంథని ఎమ్మెల్యే పుట్ట మధు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఒకప్పుడు కాటారం, మహదేవపూర్, ముత్తారం లాంటి ప్రాంతాలు అడవికే పరిమితమయ్యేవని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ప్రపంచ స్థాయిలో ఈ ప్రాంతంపై చర్చ సాగుతుందన్నారు. గోదావరి జలాలు ఉపయోగించి రెండు పంటలు పండించుకునే అవకాశంఉందన్నారు. కాళేశ్వరం ద్వారా ఎలాంటి పర్యావరణ ఇబ్బందులు లేవని, పశ్చిమ తూర్పు గోదావరిలాగా కాళేశ్వరం ప్రాంతం అభివృద్ధి బాట పడుతుందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎవరూ ఊహించని విధంగా ఈ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చెందుతుందన్నారు.

కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రిపోర్టు మొత్తం ప్రజలముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ఐదు రోజుల్లోనే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి 17 ప్రదేశాల్లో ప్రజాభిప్రాయం సేకరించడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే ప్రజాభిప్రాయ సేకరణను వాయిదా వేయాలని శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. భూసేకరణను రెవెన్యూ యంత్రాంగం చేపట్టాల్సి ఉండగా, కాంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు రైతుల వద్దకు చేరుకుని సెటిల్‌మెంట్ చేసి, ఒత్తిళ్లు తీసుకువచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ములుగు రిజిస్ట్రేషన్ అధికారిని ఇంట్లో కూర్చోబెట్టుకుని కాంట్రాక్టర్లు, ఇరిగేషన్ అధికారులు భూములను బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నేత, మాజీ చీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భూమి కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. డీపీఆర్ లేకుండా ప్రాజెక్టు ప్రారంభించడం దారుణమని, ప్రాజెక్టుకు ఎంత ఖర్చు అవుతుందని, ఎన్ని ఎకరాల భూములు పోతున్నాయో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించిన రామప్ప, లక్నవరం, గణపసముద్రం లాంటి సరస్సులకు కాళేశ్వరం నీటిని మళ్లించకుండా వేరే ప్రాంతాలకు తరలించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు.

టీఆర్ఎస్ ఉమ్మడిజిల్లా అధ్యక్షుడు టి.రవీందర్‌రావు మాట్లాడుతూపర్యావరణానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందన్నారు. గోదావరి జలాలతో తెలంగాణను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి కృషిచేస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకోవడం సబబుకాదన్నారు. గత 60 ఏళ్ల కాలంలో ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయని వాళ్లు కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు.

టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం కలుగుతుందో... ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్థానికులకు నీరు అందించకుండా బయటి ప్రాంతాలకు నీరు అందించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా డీపీఆర్‌లో పేర్కొనాలని, అప్పుడే ప్రాజెక్టు పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నిర్మిస్తున్న ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. జిల్లాలోని గణసముద్రంలోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు మళ్లించడం లేదని ప్రశ్నించారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెన్నంపల్లి పాపయ్య మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన పెద్ద చెరువులు, ప్రాజెక్టుల్లోకి కాళేశ్వరం నీరు మళ్లించకుండా ఇతర ప్రాంతాలకు ఎలా తరలిస్తారని ప్రశ్నించారు.


ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు

ప్రజాభిప్రాయ సేకరణలో ఉద్రిక్తత

టీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్

హోరెత్తిన పరస్పర వ్యతిరేక నినాదాలు

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణ ప్రభావంపై ప్రజాభిప్రాయ సేకరణకు చేపట్టిన సమావేశం రసాభాసగా మారింది. భూపాలపల్లిలోని ఏఎస్సార్ గార్డెన్‌లో శనివారం జరిగిన ఈ సమావేశం రాజకీయ పార్టీల పరస్పర విమర్శలు, దూషణలతో రసాభాసగా మారింది. కార్యకర్తల నినాదాలు, ప్రతినినాదాలతో సభా ప్రాంగణం ఉద్రిక్తంగా మారింది. మాజీ మంత్రి శ్రీధర్‌బాబు వేదికపై మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ వాయిదా వేయాలని కోరడంతో టీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కేకలు, ఆరోపణలతో హోరెత్తింది. ఉమ్మడి టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలపై దుమ్మెత్తిపోశారు. 60 ఏళ్ల పాలనలో ఒక్క ప్రాజెక్టు కూడా సాధించలేదంటూ మాట్లాడటంతో కాంగ్రెస్, టీడీపీ నాయకులు శ్రీధర్‌బాబు, గండ్ర వెంకటరమణారెడ్డి, చల్లా నారాయణరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, సీతక్క అభ్యంతరాలు తెలిపారు. కలెక్టర్ జోక్యం చేసుకోవాలని, రాజకీయాలు మాట్లాడవద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, టీడీపీ కార్యకర్తలు రవీందర్‌రావు ప్రసంగానికి అడ్డు తగులుతూ నినాదాలు చేశారు. దీంతో పది నిమిషాల పాటు సభలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఓ వైపు ప్రసంగాలు సాగుతుండగానే మరోవైపు తనకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ఒక దశలో స్టేజిపైకి దూసుకువచ్చేందుకు ప్రయత్నించగా పోలీసులు పక్కకు తప్పించారు. మరోవైపు మహాముత్తారం జడ్పీటీసీ రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులపై దుమ్మెత్తి పోయగా స్టేజిపై నుంచి పోలీసులు బలవంతంగా లాక్కెళ్లారు. దీంతో కాంగ్రెస్, టీఆర్ఎస్ మధ్య పరస్పర నినాదాలు, ఆరోపణలతో హోరెత్తింది. ప్రజాభిప్రాయ సేకరణ పార్టీల దూషణల పర్వంతో రసాభాసగా మారడంతో తమ గోడు వినిపించేందుకు వచ్చిన రైతులకు అవకాశం రాక తీవ్ర నిరాశ చెందారు. 2.45 గంటలకు సమావేశం ముగించినట్లు కలెక్టర్ ప్రకటించడంతో పలువురు రైతులు కలెక్టర్‌ను చుట్టుముట్టి తమ నిరసన వ్యక్తం చేశారు.


శ్రీధర్‌బాబు ప్రసంగంలో నిరసన తెలుపుతున్న టీఆర్ఎస్ కార్యకర్తలు

నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

నర్సంపేట దిగ్బంధనంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా) : వరంగల్ రూరల్ జిల్లాలోనే అత్యధికంగా ఆరు మండలాలతో కూడిన నియోజకవర్గమైన నర్సంపేటను కేంద్రంగా వరంగల్ రూరల్ జిల్లాను ఏర్పాటు చేయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట పట్టణంలోని ఆరుచోట్ల రోడ్ల దిగ్బంధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఆరు బృందాలుగా ఏర్పడి ఆరు చోట్ల ప్రధాన రోడ్లపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నర్సంపేట-ఖానాపురం రహదారిలో రోడ్డు దిగ్బంధన కార్యక్రమంలో పాల్గొన్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట పట్టణానికి ఆరు ప్రధాన రహదారులు ఉన్నప్పటికి నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని కొత్తగూడ, గూడూరు గంగారం కలుపుకొని నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాలనలో కొత్తజిల్లాలు ఏర్పడి సంవత్సరం గడిచిపోతున్నా జిల్లాలో కొత్త ఉద్యోగాలు, డబుల్ బెడ్‌రూమ్‌లు, దళిత గిరిజనులకు మూడెకరాల భూపంపిణీ, జరగలేదన్నారు. రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని రేవూరి ప్రకాశ్‌రెడ్డి ధ్వజమెత్తారు. వరంగల్ రూరల్ జిల్లాను ఏర్పాటుచేస్తే నర్సంపేట కేంద్రంగా ఏర్పాటు చేస్తానని పేర్కొన్న టీఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి జిల్లా కేంద్రం అంశంపై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. నర్సంపేటను కేంద్రంగా జిల్లా కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పెద్ది ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎర్ర యాకుబ్‌రెడ్డి, అజ్మీర శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు వేములబొందయ్యగౌడ్, నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షుడు మామిండ్లమోహన్‌రెడ్డితో పాటు ఆరు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



నర్సంపేట-ఖానాపురం రహదారిలో ధర్నాలో పాల్గొన్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నేతలు

బొగతను సందర్శించిన ఎమ్మెల్యే రాజయ్య



జలపాతం వద్ద స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ నయాగార అయిన వాజేడు మండలం చీకుపల్లి అటవీ ప్రాంతంలోని బొగత జలపాతాన్ని శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. జలపాతానికి సంబంధించినవిశేషాలను స్థానిక అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో మరుగున పడినటువంటి బొగత జలపాతాన్ని ప్రత్యేక రాష్ట్రంలో ప్రభుత్వం ఎంతగానో అభివృద్ధి చేస్తుందన్నారు.

ఆంధ్రా ఇంజనీర్లను పంపించాలి

కేటీపీపీ ఎదుట ఇంజనీర్ల ఆందోళన - నల్లబ్యాడ్జీలతో నిరసన



చెల్పూర్‌లోని కేటీపీపీ ఎదుట ఆందోళన చేస్తున్న ఇంజనీర్లు

గణపురం (జయశంకర్ జిల్లా) : ఆంధ్రా ఇంజనీర్లను వెంటనే స్వస్థలాలకు పంపించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఇంజనీర్స్ అసోసియేషన్, తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంజనీర్లు డిమాండ్ చేశారు. గణపురం మండలంలోని చెల్పూర్ వద్ద గల కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్(కేటీపీపీ) ఎదుట శనివారం ఇంజనీర్లు ఆందోళన నిర్వహించారు. ఉదయం విధులకు వెళ్లే సమయంలో ఇంజనీర్లు నల్లబాడ్జీలు ధరించి ప్రధాన ద్వారం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ తెలంగాణ ఇంజనీర్లకు ఇచ్చిన ప్రమోషన్ల మీద రిలీవ్ అయిన ఆంధ్రా ఇంజనీర్లు కోర్టుకు వెళ్లారన్నారు.అయితే కోర్టు ఆదేశాలతో యాజమాన్యం ప్రమోషన్లను వెనక్కి తీసుకోడానికి సిద్ధమవుతుందన్నారు. దీంతో తెలంగాణ ఇంజనీర్లకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రా ఇంజనీర్లను వెంటనే స్వస్థలాలకు పంపించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేటీపీపీలో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని సంఘం నేతలు పేర్కొన్నారు.

డీసీసీబీని భ్రష్టు పట్టించిన జంగా

● ఎర్రబెల్లిని విమర్శించే అర్హత ఆయనకు లేదు ● టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.రవీందర్‌రావు

హన్మకొండ టౌన్ : జిల్లా సహకార కేంద్ర బ్యాంకును జంగా రాఘవరెడ్డి భ్రష్టు పట్టించి రైతుల సొమ్ము దండుకున్నాడని టీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు తక్కళ్లపల్లి రవీందర్‌రావు ధ్వజమెత్తారు. హన్మకొండలోని టీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంద ఏళ్ల చరిత్ర కలిగిన డీసీసీబీని జంగా రాఘవరెడ్డి భ్రష్టు పట్టించారన్నారు. ఆయనపై చేపట్టిన విచారణలో రూ. 7కోట్ల మేర కాజేసినట్లు బహిర్గతమైన విషయం తెలిసిందేనన్నారు.బినామీ పేర్లతో బ్యాంకు సొమ్ము దోచుకున్న దొంగ రాఘవరెడ్డి అని ఆయన ఆరోపించారు. జంగాకు ఓటమి ఎరుగని ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించే అర్హత, స్థాయి లేదని దుయ్యబట్టారు. కోర్టును తప్పుదోవ పట్టించి స్టేలు తెచ్చుకుని కొనసాగుతూ నీతులు పలకడం సిగ్గు చేటని విమర్శించారు. పాలకుర్తిలో మాట్లాడే దమ్ము లేక డీసీసీబీలో కూర్చుని ఎర్రబెల్లిపై విమర్శలు చేసినంత మాత్రాన పెద్ద నాయకుడివి కాలేవని రవీందర్‌రావు మండిపడ్డాడు. ఎర్రబెల్లిని రాజీనామా చెయ్యి అనే ముందు నీ స్థాయి ఏమిటో గుర్తుచేసుకోవాలని ప్రశ్నించారు. అవినీతి పరుడైన జంగాకు డీసీసీబీ చైర్మన్‌గా కొనసాగే అర్హత లేదని పేర్కొన్నారు.

జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు మాట్లాడుతూ కోర్టు స్టేలు తాత్కాలికమేనని, ప్రజా క్షేత్రంలో దోషిగా నిలవక తప్పదని జంగాపై విమర్శలు చేశారు. బ్యాంకును దివాళా తీయించిన జంగాకు ఎర్రబెల్లిని విమర్శించే అర్హత లేదన్నారు. జంగా అక్రమాలకు కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లాంటి నాయకులు అండగా నిలవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నేతలు జన్ను జకార్య, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఇండ్ల నాగేశ్వర్‌రావు, మరుపల్ల రవి, నయీమ్, బైరి వెంకట్రాజం, అరూరి రంజిత్, కమరున్నీస, రహీమున్నీస, పద్మ పాల్గొన్నారు.

ఒత్తిడి తెస్తున్న స్పీకర్ అనుచరులు, పోలీసులు

గణపురం మత్స్య సొసైటీ డైరెక్టర్ రమేష్



హెచ్ఆర్సీ కార్యాలయం వద్ద రమేష్ కుటుంబం

గణపురం(జయశంకర్ జిల్లా) : మండలకేంద్రమైన గణపురంలోని మత్స్య సొసైటీలో డైరెక్టర్‌గా గెలిచిన తనను స్పీకర్ అనుచరులు, పోలీసులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బుర్రకాయలగూడానికి చెందిన మునిగాల రమేష్ భార్య దీప, తండ్రి మూగయ్యతో కలిసి శనివారం హైదరాబాద్‌లోని మానవ హక్కుల సంఘం కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ నెల 21న జరిగిన గణపసముద్రం సరస్సు మత్స్య సొసైటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన డైరెక్టర్ అభ్యర్థిగా తాను గెలుపొందానని రమేష్ తెలిపారు. ఈ ఎన్నికల్లో మొత్తం టీడీపీ బలపర్చిన ఐదుగురం అభ్యర్థులం గెలుపొందామని పేర్కొన్నారు. 22వ తేదీన అధ్యక్ష ఎన్నిక జరగాల్సి ఉండగా ఎన్నికల అధికారి రాకుండా స్పీకర్ మధుసూదనాచారి, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అడ్డుకున్నారని రమేష్ చెప్పారు. 22న సాయంత్రం నుంచి స్పీకర్ అనుచరులు, స్థానిక నాయకులు, పోలీసులు టీఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటు వేయాలని ఒత్తిడి తెచ్చారన్నారు. దీంతో తాను భయపడి వేరేచోట తలదాచుకుంటున్నానని తెలిపారు. అయినప్పటికీ తన భార్య, తల్లిదండ్రులపై వివిధ రకాలుగా ఒత్తిడి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. గణపురం మత్స్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో స్వేచ్ఛగా తాను ఓటు వేసే అవకాశాన్ని కల్పించాలని, తన కుటుంబానికి రక్షణ కల్పించాల్సిందిగా హెచ్ఆర్సీకి ఇచ్చిన లేఖలో రమేష్ పేర్కొన్నారు.

నేత్రదానంతో మరో జన్మ

■ ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

కన్నుమూసినా లోకాన్ని చూసే ఏకైక అవకాశమిదే

నేత్రదానంపై స్వచ్ఛంద సంస్థల విస్తృత ప్రచారం

సెప్టెంబరు 5 వరకు నేత్రదాన పక్షోత్సవాలు



సూర్య స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రిలో నేత్రాల సేకరణ (ఫైల్)

సర్వేంద్రియానాం నయనం ప్రదానం అన్నారు పెద్దలు. జీవితాంతం మనకు ప్రపంచాన్ని చూపించే కళ్లను, మనం కాలం చేసిన తర్వాత అంధులకు అందిస్తే వారికి కంటిచూపు వస్తుంది. ఈ దిశగా చొరవ చూపే మనసున్న మనుషులు ఎందరో ఉన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఉన్నాయి. వాటిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతీ ఒక్కరు ముందుకుసాగాలి. నేత్రదానానికి ధైర్యంగా ముందుకురావాలి. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ 1986 ఆగస్టు 25వ తేదీన మొట్టమొదటి సారిగా నేత్రదాన వాగ్దానం చేశారు. నాటి నుంచి ప్రతీ సంవత్సరం దేశ వ్యాప్తంగా ఈ పక్షోత్సవాలు జరుపుతున్నారు. గత శుక్రవారం నుంచి జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇవి సెప్టెంబర్ 5వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో కథనమిది.

50కి పైగా లయన్స్‌క్లబ్‌ల చొరవతో..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 50కి పైగా ఉన్న లయన్స్ క్లబ్‌ల పరిధిలోని సుమారు 1,800 మంది సభ్యులు ఈ సత్సంకల్పాన్ని తీసుకొని సమాజంలోని అన్ని వర్గాల్లో చైతన్య పర్చేందుకు ముందుకు సాగుతున్నారు. ప్రస్తుత మహబూబాబాద్ జిల్లాలో లయన్స్ క్లబ్, సూర్య స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 600 జతలకు పైగా నేత్రాలను సేకరించారు. ఎక్కడైనా మరణం సంభవించిందని తెలిసిన వెంటనే ఆయా క్లబ్‌ల ప్రతినిధులు స్పందిస్తున్నారు. మృతుల కుటుంబాలను ఒప్పించి నేత్రాలనుసేకరిస్తున్నారు. ఆపై హైదరాబాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు నిర్ణీత కాలంలో పంపిస్తున్నారు.

నేత్రదానం చేయాలిలా..

☛ ఏ వయసువారైనా మరణించిన 6 గంటల్లోగా నేత్రాలను సేకరించాలి. కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారైనా సరే నేత్రదానం చేయవచ్చు.

☛ ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిఫిలిస్, రక్త క్యాన్సర్, నీటిలో మునిగిన, కుష్ఠురోగులు, ఒళ్ళు కాలటం వల్ల మరణించిన వారి కళ్లు కార్నియాగ్రాఫ్టింగ్‌కు పనికి రావు. కానీ, పరిశోధనలకు వాడుతారు.

☛ ఇళ్లలో, బంధువుల ఇళ్లలో గాని మరణిస్తే ముందుగా నేత్రదాన కేంద్రానికి ఫోన్ చేయాలి. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి, మృతుని కళ్లని మూసివుంచి కంటిరెప్పలపై తడిగుడ్డను గానీ, గుడ్డపై ఐస్‌ముక్కలు గానీ ఉంచాలి.

☛ మృతుడి తల కింద తలగడను ఉంచాలి. నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20 నిమిషాల్లో ప్రక్రియను పూర్తి చేస్తారు. ఆకారంలో ఎటువంటి వికృతం కలగదు. నేత్రదాత గురించి, నేత్రదాత గ్రహీత గురించి రహస్యంగా ఉంచుతారు.

433 జతల నేత్రాలు సేకరించాం



మహబూబాబాద్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 433 జతల నేత్రాలను సేకరించాం. 2006 లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్‌గా ఉన్న డాక్టర్ వి.నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నేత్రాల సేకరణకు శ్రీకారం చుట్టాం. ఏటేటా ఎన్నుకునే లయన్స్‌క్లబ్ పాలకవర్గ కమిటీ సమష్టి కృషి ద్వారా నేత్రదానంపై విస్తృత ప్రచారం చేస్తూ ఎక్కడైన మరణం చోటు చేసుకుందని తెలిస్తే వెంటనే లయన్స్ సభ్యులు అక్కడికి చేరుకుని మృతుల బంధువులను నేత్రదానానికి ఒప్పించి సేకరణ చేస్తున్నాం.

- పీవీ ప్రసాద్, పూర్వ అధ్యక్షుడు, లయన్స్‌క్లబ్ మహబూబాబాద్

188 జతల నేత్రాలు సేకరించాం



మేం మా సేవా సంస్థ ద్వారా 2009 నుంచి ఇప్పటి వరకు మహబూబాబాద్, నెక్కొండ, కేసముద్రం, మరిపెడ, కురవి, బయ్యారం, డోర్నకల్‌లలో 188 జతల నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి అందజేశాం. ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగిస్తున్నాం. మరింత మంది నేత్రదానానికి ముందుకురావాలి.

- అడ్డిచర్ల మాధవరావు, వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్య స్వచ్ఛంద సేవా సంస్థ, మానుకోట

దళితవాడల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

గార్ల: స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడుస్తున్న దళితవాడలు అభివృద్ధికి నోచుకోక పోవడం విచారకరమని కులవివక్షత వ్యతిరేక పోరాట సమితి(కేవీసీఎస్) జిల్లా నాయకుడు చింతా ఎల్లయ్య అన్నారు. హైద్రాబాద్‌లో దళిత సోషణ్ ముక్తి మంచ్ జాతీయ సమావేశాలను పురస్కరించుకొని శనివారం గార్లలో కేవీపీఎస్ జెండాను చింతా ఎల్లయ్య ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఆమెడ దూరంలో ఉన్న దళిత గిరిజన గ్రామాల అభివృద్ధికి సబ్ ప్లాన్ నిదులు విడుదల చేసి అభివృద్ధి పర్చాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్, ఇమ్మడి వెంకన్న, వంగూరి వెంకటేశ్వర్లు, కోటయ్య, కొండయ్య, ఏసు, సంపత్, రంజిత్, శంకర్, శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు

డోర్నకల్: వినాయక చవితి సందర్భంగా పట్టణంలో గణపతి విగ్రహాలు శుక్రవారం కొలువుదీరాయి. కృష్ణవేణి విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం కరస్పాడెంట్ నూతక్కి వెంకటేశ్వర్లు, హెచ్ఎం లక్ష్మి, డైరెక్టర్లు బాబు రవితేజ, శ్వేతనాగశ్రీ 500 మట్టి విగ్రహాలతో పాటు మొక్కలను పంపిణీ చేశారు. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు.

కురవిలో భక్తిశ్రద్ధలతో వినాయకచవితి

కురవి : మండలంలో వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటుచేసి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో రాజేంద్రం, దేవాలయ ఛైర్మన్ రాజునాయక్ పాల్గొన్నారు. కురవిలో ఫ్రెండ్స్ యూత్, ఆటోడ్రైవర్స్ యూనియన్, ఎస్సెస్సీ యూత్, జీవైసీ యూత్ సహా 23సెంటర్లలో వినాయక విగ్రహాలను నెలకొల్పారు. కురవి పోలీస్‌స్టేషన్ పరిధిలో 130 సెంటర్లలో, సీరోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో 70సెంటర్లలో విగ్రహాలను ఏర్పాటుచేశారు.

బయ్యారంలో..

బయ్యారం : చతుర్థశితో మొదలై తొమ్మిది రోజుల పాటు జరుపుకునే గణేష్ నవరాత్రోత్సవాలు శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమైయ్యాయి. మొత్తం 11పంచాయతీ పరిధిలో 90 గ్రామాల్లోని పురవీధుల్లో గణనాథులు కొలువుదీరి పూజలందుకుంటున్నారు. స్థానిక జగ్గుతండాలో వడ్డెర సంక్షేమ సంఘం నేతృత్వంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద వెంకటేశ్వరుడి రథంపై కొలువుతీరిన గణనాథుడు ఆకట్టుకున్నాడు. గంధంపల్లిలో జరిగిన ఉత్సవాల్లో ఎంపీపీ గుగులోత్ జయశ్రీ పాల్గొని పూజలు నిర్వహించారు.

గార్లలో..

గార్ల: వినాయకచవితి వేడుకలు మండలంలో ఘనంగా ఆరంభమయ్యాయి. వాడవాడలా గణేష్ మండపాలు నిర్మించారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో, గౌడ సంఘం ఆధ్వర్యంలో భారీ గణానాథుడిని ఏర్పాటు చేశారు. శ్రీలక్ష్మీ ట్రేడింగ్ రైస్ మిల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి ఘనంగా పూజలు నిర్వహించారు. తొలిరోజు పూజల్లో సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీపీ వెంకట్‌లాల్, ఎస్సై సీహెచ్ వంశీధర్, వడ్లమూడి దుర్గాప్రసాద్, ఇల్లందు ఏఎంసీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు,వేణుగోపాల్, సతీష్, రమేష్ బాబు, శ్రీనివాస్ గౌడ్, కట్టా రమేష్, పాల్గొన్నారు.

కొత్తగూడలో..

కొత్తగూడ: వినాయక చవితి సందర్భంగా మండలంలో ఏకదంతుడు కొలువు దీరాడు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రుల నిర్వహణను వైభవంగా ప్రారంభించారు. మండలంలోని గాంధీనగర్ గురుకుల పాఠశాల, పొగుళ్ళపల్లి పాఠశాలలో మట్టి గణపతులను ప్రతిష్ఠించి విద్యార్థులు పూజలు చేశారు. ఆయా కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పూల యాదగిరి, సర్పంచ్‌లు భూపతి తిరుపతి, వజ్జ వెంకటలక్ష్మి, భద్రమ్మ, ఈసం కాంతమ్మ, స్వామి, ఉత్సవ కమిటీ సభ్యులు వజ్జ బాలరాజు, వెంకన్న, సమ్మయ్య, సారంగం, యాకయ్య, సురేష్, వేణు, జనార్దన్ పాల్గొన్నారు.

గంగారంలో..

గంగారం: మండలంలోని కోమట్లగూడ గ్రామంలో గణనాథున్ని ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. పూజారి సునారి వెంకటేశ్వర్లు పత్రులతో పూజలు నిర్వహించిన అనంతరం ఉండ్రాళ్లు, పప్పు బెల్లం, చలిమిడి నైవేద్యం పెట్టారు. మండల వ్యాప్తంగా భక్తమండలిలు, యువజనసంఘాల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సురేష్, అశోక్, తాళ్ల రామచంద్రం, వడియా సతీష్ పాల్గొన్నారు.



డోర్నకల్‌లో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం


కురవిలోని వీరభద్ర ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు


గంధంపల్లి ఉత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ జయశ్రీ


కోమట్లగూడలో పూజలందుకుంటున్న గణనాథుడు


కొత్తగూడలో పూజలో పాల్గొన్న భక్తులు


గార్లలో పాల్గొన్న సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, ఎస్సై వంశీధర్

ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

గార్ల: పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక మంగపతిరావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు స్వరాష్ట్ర పాలనలోను రాజకీయ నిరుద్యోగులకు తప్ప పేద మధ్య తరగతి ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. ప్రశ్నించిన ప్రతిపక్షాలను ప్రజాసంఘాలను పోలీసు బలగాలతో గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో మండల కార్యదర్శి శ్రీనివాస్, గిరిప్రసాద్, విపి వెంకటేశ్వర్లు, రాజారావు, గోవింద్, సత్తార్‌మియా, ఈశ్వర్‌లింగం, హరి, కవిత, నాగమణి, వీరస్వామి, వశ్య, కొండయ్య, సాయి పాల్గొన్నారు.

పారితోషికాన్ని పెన్షనర్లకు వర్తింప చేయాలి

గార్ల: తెలంగాణ ఆవిర్భావ పారితోషికాన్ని పెన్షనర్లకు వర్తింప చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్మెంట్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూపురాణిసీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గార్లలో గట్టు అనంతరాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదో పీఆర్సీ రికమండ్ ప్రకారం 70 సంవత్సరాలకే అడిషనల్ క్వాంటమ్, 8 సంవత్సరాల వేయిటేజీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాకు వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. సమావేశంలో అనంతరాములు, సుధాకర్ రావు, మల్లయ్య, రాంచందర్, వెంకటయ్య, పాల్గొన్నారు.

వీరభద్రస్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి

కురవి: కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామి, భద్రకాళిమాతలకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం మాట్లాడుతూ వీరభద్రస్వామిని దర్శించుకోవడం తన అదృష్టమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యవతిరాథోడ్, నాయకులు బండి వెంకట్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, ఐలు నరహరి, నెహ్రూనాయక్, బాజ నాగయ్య, కిషోర్‌రాజు, పీఆర్‌టీయు నాయకులు గుర్రం చెన్నకేశవరెడ్డి, బి.వెంకట్‌రెడ్డి, గోవర్ధన్‌యాదవ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

డోర్నకల్: సామాజిక వర్గ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీమాస్ ఫోరం మండల నాయకుడు అంగోతు వెంకన్న విమర్శించారు. స్థానిక అశోక్ భవన్‌లో శనివారం ఫోరం ఆధ్వర్యంలో రౌండ్‌టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9న మహబూబాబాద్‌లో జరిగే ఫోరం సమావేశానికి ప్రజా గాయకులు గద్దర్, విమలక్క, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో మల్లెశం, లాలునాయక్, వెంకన్న, మాధవరావు, వెంకట్రాం, జేవీఆర్ పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయంలో చోరీకి యత్నం

బయ్యారం : బయ్యారం రంగాపురం ముత్యాలమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రికి చోరీకి విఫలయత్నం చేశారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఈ నెల 20న రంగాపురంలో బోనాలు నిర్వహించగా ఆలయంలో చోరీకి యత్నించారు. గర్భగుడి తాళం పటిష్టంగా ఉండడంతో హుండీలోని కానుకలు అపహరణకు గురికానట్లు తెలిసింది.

గిరిజన పూజారులకు వేతనం ఇవ్వాలి : గిరిజన సేవాసంఘ్


సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సేవాసంఘ్ రాష్ట్ర అధ్యక్షడు శంఖర్‌సాధు

గంగారం: గిరిజన పూజారులకు రాష్ట్ర ప్రభుత్వం వేతానాలు ప్రకటించాలని జగదాంబా మేరియా బుడియబాబు(జేయంబీ) గిరిజన సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. శంఖర్‌సాధు డిమాండ్ చేశారు. మండలంలోని బూర్కవారిగుంపులో శనివారం జరిగిన శివసత్తువుల సమావేశంలో ఆయన మాట్లాడుతు గిరిజన సంప్రదాయాలను కాపాడుతూ తరతరాలుగా కోయ దేవతలకు గిరిజన పూజారులకు, శివసత్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి గిరిజన ఆలయాన్ని ప్రభుత్వం దత్తత తీసుకుని ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. సాధువులకు, శివసత్తులకు, పూజారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులుగా గర్తించాలన్నారు. మూఢ నమ్మకాలపేరుతో సాధువులపై గిరిజన పూజారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. కార్యక్రమంలో జజ్జరి లక్ష్మీనర్సమ్మ, రాములు, రాజశేఖర్, వేల్పుల ప్రసాద్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ బిల్లులు చెల్లించాలి..

బయ్యారం : ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ ఎన్డీ నేతలు శనివారం తహసీల్దార్ రామకృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు వీరభద్రం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటే నేటి ప్రభుత్వం బిల్లులు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అనురాధ, వెంకన్న, సంగన్న, ఉపేందర్, గణేష్, నాగరాజు, లక్ష్మి, పద్మ, అశ్వని పాల్గొన్నారు.

సీఆర్టీలను రెగ్యులైజ్ చేయాలి : ఏటీఎఫ్

బయ్యారం : కస్తూర్బా, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసే సీఆర్టీలను తక్షణమే రెగ్యులైజ్ చేయాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిద్ధబోయిన లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బయ్యారంలో శనివారం జరిగిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ టీచర్స్‌కు ఏకీకృత సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలి, ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెం.3 ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. ఈనెల 28న ఐటీడీఏల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రామచంద్రు, భాస్కర్, కృష్ణయ్య, రామక్రిష్ణ, లక్ష్మీనారాయణ, రామారావు, రాజేశ్వర్‌పాల్గొన్నారు.

మరో పదేళ్లు కేసీఆరే ముఖ్యమంత్రి

డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే సత్యవతిరాథోడ్

కురవి: తెలంగాణకు మరో పదేళ్లు ముఖ్యమంత్రిగా కేసీఆరే ఉంటారని, ఆయన పాలను దేశంలోని అనేక రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే సత్యవతిరాథోడ్ అన్నారు. కురవి మండలం సీరోలు శివారు రూప్లాతండాలో ఇటీవల మృతి చెందిన బుజ్జి కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. అనంతరం కురవిలో అనారోగ్యంతో బాదపడుతున్న టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీరాం జగన్నాథంను పరిమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు బండి వెంకట్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, ఐలు నరహరి, బాజ నాగయ్య, గుగులోత్ నెహ్రూనాయక్, కిషోర్‌రాజు పాల్గొన్నారు.


వడ్డెపల్లి మండల ఆఫీస్ ఎదుట కొలువుదీరిన గణపయ్య


హన్మకొండలో పూజలందుకుంటున్న లంబోదరుడు


వరంగల్ ఆర్ఎన్‌టీ రోడ్‌లో ఏర్పాటు చేసిన గడ్డి గణపతి


వరంగల్ ఎస్‌వీఎన్ రోడ్‌లోని వెంకటేశ్వర గుడి సమీపంలో..


హన్మకొండలో మయూర వాహనంపై కొలువుదీరిన గణనాథుడు


హన్మకొండ రాగన్న దర్వాజ శ్రీరాం మిత్ర ఆధ్వర్యంలో


రూరల్ జిల్లా శాయంపేటలో ఆదిశేషుడిపై ఆదిదేవుడు..

జయములివ్వు బొజ్జ గణేశా..

- కన్నులపండువగా ప్రారంభమైన గణపతి నవరాత్రి ఉత్సవాలు
- ఎటుచూసినా గణపయ్యలు కొలువుదీరిన మండపాలే
- ఆకట్టుకుంటున్న భిన్న ఆకృతుల గణనాథులు
- ఐదు జిల్లాల్లో తళుకులీనుతున్న ఆధ్యాత్మిక కాంతులు

వరంగల్ కల్చరల్

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలు శుక్రవారం కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ జిల్లాల్లో గణనాథులు పెద్ద సంఖ్యలో కొలువుదీరారు. సంప్రదాయసిద్ధంగా పూజలు చేసి వినాయకుడిని ప్రతిష్ఠించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో ఆకట్టుకునే ఆకృతుల్లో కొలువుదీరిన గణపయ్యలు భక్తజనాన్ని విశేషంగా ఆకట్టుకంటున్నారు.

నగరంలో...

చారిత్రిక వరంగల్ నగరంలో గణపతి నవరాత్రి ఘనంగా మొదలయ్యాయి. గణపతి బప్పా మోరియా..! మంగళమూర్తి మోరియా.. జైబోలో గణేష్ మహారాజ్‌కీ జై.. అంటూ నినాదాలతో యువకులు నృత్యాలు, డప్పు చప్పుళ్ల మోతల మధ్య గణపయ్య ప్రతిమలను మండపాలలో ప్రతిష్ఠింప చేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమైన గణపతి విగ్రహాల ప్రతిష్ఠాపనలు గంటల తరబడి ఊరేగింపుల మధ్య రాత్రి 10 గంటల వరకు కూడా కొనసాగాయి. సర్వాంగ సుందరంగా అలంకరింప చేసిన మండపాలలో కొలువైన గణనాథులు తొలి పూజలందుకున్నారు. ఇంటింటా ఉదయమే తలంటు స్నానం చేసి నూతన వస్త్రాలతో బుల్లి గణపయ్యలకు భక్తితో, మొకరిల్లి పూజలు నిర్వహించారు. హన్మకొండ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద 12 ఫీట్ల గణనాథుని వేడుకగా తీసుకొచ్చి పూజాదికాలు ప్రారంభించారు. పబ్లిక్ గార్డెన్స్ నుంచి అంబేద్కర్ చౌక్, అటు రాంనగర్ ఏరియా మొత్తం విద్యుత్‌కాంతులతో తళుకులీనుతున్నాయి.

హన్మకొండలోని బ్రాహ్మణవాడ, ఎక్సైజ్ కాలనీ, అడ్వకేట్స్ కాలనీ, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, టైలర్‌స్ట్రీట్, సుధానగర్, తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను ప్రతిష్ఠింప చేశారు. అలాగే హన్మకొండ చౌరస్తాలోని సీపీరెడ్డి, జీవన్‌లాల్, ప్రొద్దుటూరి కాంప్లెక్స్ లలో కూడా నవరాత్రి వేడుకల ను ప్రారంభించారు. వరంగల్ రైల్వే గేట్, దుర్గేశ్వరాలయం, పిన్నవారివీధి, బట్టల బజార్, సునీల్ థియేటర్ కాంప్లెక్స్, ఓసిటీ, కాశీబుగ్గ ప్రాంతాల్లో రకరకాల భంగిమలలో భక్తులను ఆకర్షించేలా వినాయక ప్రతిమలను మండపాలలో ప్రతిష్ఠింప చేసి పూజలు నిర్వహించారు. కాజీపేట పట్టణం పరిసర ప్రాంతాల్లో వందకు పైగా విగ్రహాలను ప్రతిష్ఠించారు.


వేయిస్తంభాల ఆలయంలో..


చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయంలో ఆది దేవుడి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ఆరంభమయ్యాయి. వరసిద్ధి వినాయకుడిగా మూషిక వాహన అవతారంలో అలంకరించారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారి వెనిశెట్టి సుబ్రమణ్యం గృహం నుంచి 10 అడుగుల మట్టి గణపయ్యను ఊరేగింపుగా ప్రత్యేక రథంపై మేళతాళాలతో తీసుకొచ్చి ఆలయ నాట్యమండపంలో ప్రతిష్ఠింప చేశారు. రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గుడిమళ్ల రవికుమార్ ఆలయాన్ని సందర్శించి గణపతి మహా నవరాత్రి వేడుకలను జ్యోతి వెల్గించి ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్తలు, గాయత్రి గ్రానైట్స్ అధినేత ఒద్దిరాజు వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య నేత గట్టు మహేష్‌బాబు, స్థానిక కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ తదితర ప్రముఖులు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్నారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలోని ఆంజనేయ స్వామి సన్నిధిలో కుంజల మహేష్ సహకారంతో మహాగణపతి హోమాన్ని నిర్వహించారు. సాయంత్రం పురాణ పండితులు సోమశేఖర శర్మ శమంతకోపాఖ్యానం నిర్వహించారు. రాత్రి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నీలాధీరజ్ బృందం సంప్రదాయ కూచిపూడి నృత్యాలు ప్రదర్శించింది.


వేయిస్తంబాల గుడిలో జరిగిన గణపతి పూజలో పాల్గొన్న రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్మన్ గుడిమళ్ల రవికుమార్


తొర్రూరు పట్టణ కేంద్రంలో ఆకులతో ఏర్పాటు వినాయకుడి ప్రతిమ


మహబూబాబాద్ పట్టణంలో కొలువుతీరిన గణనాథుడు


వరంగల్‌లోని గిర్మాజీపేట నవజ్యోతి ఆధ్వర్యంలో కొలువు దీరిన గణనాథుడు


హన్మకొండ వికాస్ నగర్‌లో..


హన్మకొండ టైలర్ స్ట్రీట్‌లో..


రామన్నపేటలో ఏకశిల గజానన మండలి ఆధ్వర్యంలో వెదురు బొంగులతో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు


వినాయక విగ్రహం వద్ద పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు


మామునూరు బెటాలియన్‌లో పూజలు నిర్వహిస్తున్న కమాండెంట్ చెరాయిల్ సన్ని, సతీమణి లిస్సీ



కాజీపేట బాపూజీనగర్‌లో వివాదానికి దారితీసిన ప్రతిమ ఇదే..

కలెక్టర్ అమ్రపాలి.. బాలగణేశుడు..

వివాదాస్పదంగా మారిన విగ్రహం • బెడిసికొట్టిన యువజన సంఘం క్రియేటివిటీ మరో విగ్రహంతో పూజలు

కాజీపేట టౌన్(వరంగల్ అర్బన్ జిల్లా): వినాయక చవితిని పురస్కరించుకుని గణేష్ మండపాల్లో వివిధ ఆకృతుల్లో గణనాథులను ఏర్పాటు చేయడం సర్వసాధారణమైంది. కాజీపేట బాపూజీనగర్ గణేష్‌మండలికి చెందిన యూత్ సభ్యులు మాత్రం తాము ఏర్పాటుచేసే వినాయక ప్రతిమ వైవిధ్యంగా ఉండాలని తలిచారు. అప్పటికే వరంగల్ అర్బన్ జిల్లా కలెక్టర్ అమ్రపాలి అంకితభావంతో స్ఫూర్తిపొందిన వారంతా ఓ ఆలోచనకు వచ్చారు. కలెక్టర్ అమ్రపాలి చేతుల్లో బాలగణేషుడు ఉండేలా ప్రత్యేక ప్రతిమ తయారీకి బాపూజీనగర్‌లోనే ఉన్న తయారీదారులకు ఆర్డర్ ఇచ్చారు. ఒడిశాకు చెందిన కళాకారులతో ఈ ప్రతిమ తయారీ పూర్తయింది. 25న శుక్రవారం వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించేందుకు యూత్ సభ్యులు ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంతలో ఈవిషయం మీడియాలో వైరల్ అయింది. మానవమాత్రుల చేతిలో బాలగణేషుడు ఉన్నట్లుగా విగ్రహం తయారీ చేయడంపై విమర్శలూ వెల్లువెత్తాయి. విషయం వివాదస్పదంగా మారడంతో విగ్రహం తయారీకి ఆర్డర్ ఇచ్చిన బాపూజీనగర్ గణేష్‌మండలి నిర్ణయాన్ని మార్చుకుంది. దాని బదులు మరో వినాయక ప్రతిమను తీసుకెళ్లి ప్రతిష్ఠించి, పూజలు చేశారు. ఈనేపథ్యంలో వినాయక ప్రతిమల తయారీకేంద్రం వారు వివాదానికి కారణమైన విగ్రహంలో స్త్రీ మూర్తి ప్రతిమ రూపురేఖలు కనిపించకుండా చేశారు. పోలీసులు ప్రతిమల తయారీ కేంద్రానికి చేరుకునేసరికి, దుకాణాన్ని మూసివేశారు.


వరంగల్ బట్టల బజార్‌లోని బట్టల వర్తక సంఘం ఏర్పాటు చేసిన వినాయకుడు


వరంగల్ కాశిబుగ్గలోని కొలువుదీరిన గణనాథుడు..


నక్కలగుట్టలోని వాటర్ ట్యాంక్ వద్ద కొలువు దీరిన గణనాథుడు



వరంగల్‌లోనిపాపయ్యపేట చమన్‌లోని మణికంఠ హోటల్‌లో త్రీ వీలర్‌పై వినాయకుడు


వరంగల్ గీతా భవన్ సమీపంలో శ్రీ సిద్ధి విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ వారి గవ్వల వినాయకుడు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనంలోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహర్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకున్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్ల గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

